## సాధారణ స్థితిలోనే బీమునిపాదం జలపాతం



16లో..




# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 17, జులై, 2023 | 16 పేజీలు


సొంత పార్టీలోనే అసమ్మతి

# ఓరుగల్లు గులాబీలో గుబులు

వివరాలు 2 లో..



- సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉద్యమకారుల తిరుగుబావుట
- ఉక్కిరి బిక్కిరవుతున్న ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓరుగల్లు ఉమ్మడి జిల్లా గత రెండు పర్యాయాలుగా అండదండగా ఉండటమే కాకుండా మొత్తం 12 నియోజకవర్గాల్లో 11 నియోజకవర్గాల్లోనూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న విషయం విధితమే. కాగా సిట్టింగ్ ఎమ్మెల్యేలపై రోజు రోజుకు పెరుగుతున్న ప్రజావ్యతిరేకతతో పాటు గులాబీ పార్టీలో మొదటి నుంచి ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీకే కట్టుబడి పనిచేస్తున్న ఉద్యమకారుల నుండి, ఆశావాహుల నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈ సారి తిరుగుబాటు తప్పదన్న సంకేతాలు ఓరుగల్లు గులాబీ పార్టీలో అలజడి రేపుతున్నాయి.

# ఇంటర్ అడ్మిషన్లకు పాట్లుపడుతున్న లెక్చరర్లు




2 లో..

- జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- ఇప్పటి వరకు చేరిన 1000 మంది విద్యార్థులు
- కొనసాగుతున్న లెక్చరర్ల ప్రచారం
- 2 వేల మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యం

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:**
ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల ప్రచారం కొనసాగుతుంది. అడ్మిషన్లకై నానా పాట్లు పడుతున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఎక్కువ శాతం కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేరడంతో ప్రభుత్వ కళాశాలల్లో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరలేదు.

## రాజకీయాల కోసం సమాజాన్ని తాకట్టు పెట్టవద్దు



16లో..

- యూనిఫాం సివిల్ కోడ్‌తో అన్నివర్గాలకు సమన్యాయం
- బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ నరసింహారెడ్డి

**వరంగల్ జూలై16 ప్రభాతవార్త:**
రాజకీయ స్వలాభాల కోసం సమాజిన్ని పావుగా వాడుకోవద్దని బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పనికంటి దామోదర్ రెడ్డి, కుసుమ సతీష్ బాబు అధ్యక్షతన వరంగల్ తూర్పులోని వరంగల్ ఉర్సు

మున్నూరుకాపుల

## ఉన్నతికి కృషి చేస్తా

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



16లో..

శంకర్‌నాయక్‌కే టికెట్ ఇస్తే

# మా ఓటు నోటాకే

- ఎమ్మెల్యేపై తిరుగుబాటుదారుల రహస్య సమావేశం
- సమావేశంను నిలువరించడానికి ఏరియాకు బిఆర్ఎస్ శ్రేణులు
- తీవ్ర ఉద్రిక్తత,పోలీసుల రంగప్రవేశంతో ఖాళీచేయించిన వైనం



16లో..

# ఓరుగల్లు గులాబీలో గుబులు

ఓ వైపు తెలంగాణలో రాహుల్ ప్రియాంక సభలతో పుంజుకుంటుందన్న ప్రచారం జరుగుతుండటంతో పాటు ఎమ్మెల్యేల్లో తమ నియోజకవర్గాల నుంచి ప్రజల నుంచి సొంత పార్టీ నేతల నుంచి ఎదురవుతున్న ప్రతిఘటనల దృష్ట్యా గులాబీ అధినేత సీఎం కేసీఆర్, సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు పట్ల వరుసగా సర్వేలు చేయించడంతో గత కొంత కాలంగా సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. కాగా సొంత పార్టీలోని నేతలు, తమ తమ నియోజకవర్గాల్లో టిక్కెట్లను ఆశిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో కొన్ని నియోజకవర్గాల్లో టిక్కెట్లు డౌట్ అన్న సంకేతాలు పార్టీ హైకమాండ్ నుండి అందుతుండటంతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని పరకాల, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి, మహబూబాబాద్, డోర్నకల్, వరంగల్ తూర్పు ఆయా నియోజకవర్గాల్లో రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేర్పులు మార్పులు ఉంటాయని ప్రచారం జరుగుతుండటం ఓ వైపు అయితే సొంత పార్టీ నేతలతో పాటు బహుజన ఉద్యమకారులు బహిరంగానే ఎమ్మెల్యేలపై తిరుగుబావుట ఎగురవేస్తూ రోడ్డు ఎక్కడంతో గులాబీ పార్టీలో రచ్చ రచ్చ అవుతుంది ఉద్యమాల జిల్లా అయిన ఓరుగల్లు, పరకాలలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బహుజన తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని అగ్రవర్ణాల తన సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్నారని ఈసారి పరకాల టిక్కెట్ బీసీ టిక్కెట్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ ప్రారంభం నుండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నాగుర్ల వెంకన్నకు రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల టిక్కెట్ ఇవ్వాలని బహుజన కారులు మండలాల వారిగా సభలు సమావేశాలు నిర్వహిస్తూఎమ్మెల్యేపై తిరుగు బావుటా ఎగురవేయడంతో దానికి నాయకత్వం వహిస్తున్న గజ్జి విష్ణు, సందెల సునిల్‌ను గులాబి పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో పాటు గుడెప్పాడులోని మైనార్టీ తెలంగాణ ఉద్యమనేత బాబుమియాపై చల్లా అనుచరులు దాడి చేయడం లాంటి సంఘటన అనంతరం ఉద్యమకారులు చల్లాకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ఉద్యమం చేయడం లాంటి సంఘటనలు పరకాల నియోజకవర్గంలో ఆసక్తి రేపుతున్నాయి. అలాగే వరంగల్ తూర్పులో సైతం స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌పై తూర్పు నేతలైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేరుగు గుండు సుధారాణి, ఎమ్మెల్సీ రవిచంద్ర, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రాజనాల శ్రీహరిలు తిరుగుబావుట ఎగరవేయడంతో తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలి అసమ్మతి వాదులు రోజు రోజుకు పెరుగుతుండటంతో ఎమ్మెల్యే నరేందర్‌కు తీవ్ర వ్యతిరేకత తప్పడం లేదు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాజీ డిప్యూటి సీఎం ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, స్థానికఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మధ్య బహిరంగంగానే జరుగుతున్న పంచాయితీ రచ్చకెక్కడం అదిష్టానం వరకు వెళ్లడం, రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యను పిలుపించుకొని వార్నింగ్ ఇచ్చిన సంఘటన ఘన్‌పూర్‌లో చర్చనీయాంశమైంది. ఇదంతా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పనే అని ఘన్‌పూర్‌పై రాభోయే ఎన్నికల్లో తనదేనని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పోటీ సభలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే రాజయ్య వర్గీయులు ఆరోపిస్తున్నారు. కాగా మరో ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జనగామ నియోజకవర్గంపై పట్టుసాధించడం కోసం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై సొంత కూతురిని ఉసిగొలిపి ఆరోపణలు చేయిస్తున్నారనే ప్రచారం బాహాటంగానే జరుగుతుంది. దీంతో పాటు అవినీతి ఆరోపణలు, భూకబ్జాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఈసారి టిక్కెట్ కష్టమే అని సొంత పార్టీ నేతలు చేస్తుండటంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వర్గాలుగా జనగామ బిఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయాయి. భూపాలపల్లి మాజీ శాసన సభ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసుధనచారి వర్గీయులు ఈ సారి మధుసుదన్‌చారికే వస్తుందని భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రచారం చేస్తుండటంతో భూపాలపల్లిలో బిఆర్ఎస్ సిరికొండ వర్సెస్ గండ్ర వర్గాలుగా చీలిపోయిందని చెప్పవచ్చు. అలాగే వివాదాలకు కేరాఫ్‌గా పేరున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సొంత పార్టీ ఉద్యమకారులు తిరగబడుతుండటంతో అక్కడ మార్పు తప్పదనేప్రచారం జరుగుతుంది. తన నియోజకవర్గంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావుతో పాటు మంత్రి సత్యవతిరాథోడ్ జోక్యం చేసుకుంటున్నారని తమ ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. కాగా డోర్నకల్ సీనియర్ శాసన సభ్యులు రెడ్యానాయక్‌పై సొంత పార్టీ అసమ్మతి నేతల సెగతో పాటు ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండటంతో డోర్నకల్‌లో సైతం సిట్టింగ్ స్థానం డౌటే అన్న ప్రచారం జరుగుతుంది. వరంగల్ పశ్చిమ వర్దన్నపేట, నర్సంపేటలో సైతం సొంత పార్టీ నేతలే ఉద్యమకారులు స్థానిక ఎమ్మెల్యేలపై గుర్రు మీద ఉండటంతో గులాబీ బాస్ సీఎం కేసిఆర్‌కు సైతం విస్మయానికి గురిచేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇంటర్ అడ్మిషన్లకై పాట్లుపడుతున్న లెక్చరర్లు

మొదటి పేజీ తరువాయి

దీంతో లెక్చరర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వీస్ క్రమబద్ధీకరణ జరిగిన నేపథ్యంలో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరకపోవడం వారిని కొంత మేరకు నిరుత్సాహానికి గురి చేస్తుంది. అయినప్పటికీ ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తున్నారు. మే 15 నుండి జూనియర్ కళాశాలల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం జూన్ 1న జూనియర్ కళాశాలలు పునః ప్రారంభమయ్యాయి. నాటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తూ 50 శాతం మేరకు విద్యార్థులను ఇంటర్మీడియెట్‌లో జాయిన్ చేయించారు. ఈ నెలాఖరు వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు కొనసాగనున్నాయి. ఈ నెల 7వ తేదీన పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరుతున్నారు. దీంతో అడ్మిషన్ల పెరుగుదలకు మరింత పెంచే అవకాశం లేకపోలేదు. అధికారులు సూచించిన లక్ష్యం అమలు చేసేందుకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేస్తున్నప్పటికీ ఎంత మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఇదిలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇంజనీరింగ్‌లో విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు. కొందరు విద్యార్థులు శిక్షణ ద్వారా ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి ఇంజనీరింగ్‌లో సీట్లు కూడా సాధించారు. ఈ క్రమంలో కొంత మేరకు విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంగ్లీష్ సబ్జెక్టులో కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఇంటర్ విద్యలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఏటా కొత్త విధానాలను అమలు చేస్తూ ఇంటర్ విద్య అభివృద్ధికి కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలు మనుగడ సాగించాలంటే విద్యార్థుల సంఖ్య పెంపు ఎంతైనా అవసరం. కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ క్రమబద్ధీకరించిన నేపథ్యంలో పోస్టులు నిలబడాలంటే కోర్సుల్లో విద్యార్థులు చేరాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో లెక్చరర్లు అడ్మిషన్ల పెంపుకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో కలెక్టర్ అనుదీప్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కలెక్టర్ అనుదీప్ ఐఏఎస్ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా కలెక్టర్ అనుదీప్ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి శాలువాలతో సత్కరించి శ్రీస్వామి వారి మెమెంటోను బహూకరించారు.



# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



పాల్వంచ, జూలై 16 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామాల మధ్యలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయాన్ని ఆదివారం జిల్లా మాజీ కలెక్టర్ దురిశెట్టి అను దీప్ కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజ లు చేశారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల బదిలీల్లో భాగంగా ఆయన హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీర సభ్యులు కలెక్టర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక గోత్రనా మార్చన పూజలు చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో కలెక్టర్ దంపతులకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందించారు.

# జనం మెచ్చిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొ త్తగూడెం ఏజెన్సీ జిల్లాలో పేదల వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరి ష్కారం కోసం అనునిత్యం శ్రమి ంచి జనం మెచ్చిన కలెక్టర్‌గా అనుదీప్ ఉత్తమ సేవలు అందించారని, ఆయన సేవలు భవిష్యత్తులో జిల్లాకు ఉపయోగపడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్‌గా తొలిసారి భద్రాద్రి జిల్లా నుంచి బాధ్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై రెండేళ్లపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ అనుదీప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు గృహ వసతి, పోడు భూముల సమస్య, ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్య వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. మరిన్ని పదోన్నతులు సాధించి భవిష్యత్తులో భద్రాద్రి జిల్లాకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.

# ఏకలవ్య పాఠశాలలో అడ్మిషన్‌ల ఆదిమ జాతి విద్యార్థులకు అన్యాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో కణితి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య ఇంగ్లీష్ మీడియాం స్కూల్‌లో ఆదివాసీ విద్యార్థులందరికి ప్రవేశ అడ్మిషన్‌లు కల్పించడం లేదని ఆరోపించారు. ఆన్‌లైన్ సిస్టం ద్వారా దరఖాస్తులు రాష్ట్ర మొత్తం అవకాశం కల్పించడం మూలంగా పట్టణ ప్రాంత విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సీట్లు పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఆదివాసీ విద్యార్థులను వెనుకబాటు తనాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఏకలవ్య పాఠశాలలు నెలకొల్పితే కనీసం స్థానిక విద్యార్థులకు కూడా సీట్ల దక్కే అవకాశం లేదని విమర్శించారు. చర్ల, దుమ్ముగూడెం, కారేపల్లి, గుండాల మండలాల్లో ఉన్న ఏకలవ్య స్కూల్‌లో స్థానిక ఆదివాసీ విద్యార్థులకు సీట్లు దొరకడం లేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో స్కూల్స్ ఏర్పాటు చేస్తే ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందని భావించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు నిరాశగానే మిగిలాయని అన్నారు. శ్యామల బాబురావు కణితి నాగేశ్వరరావు, కాక రాంబాబు, కాక సురేష్, కాక రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు పిఏసిఎస్ చైర్మన్ పరామర్శ



**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలో్ల ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయా కుటుంబాలకు ఆర్థికసాయమందించారు. మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన కన్మంతరెడ్డి మహిపాల్‌రెడ్డి వారం రోజుల క్రితం మృతి చెందగా అతని ఇంటికి వెళ్లిన లింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆరెల్లి మొగిలి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వారికి ఆర్థికసాయమందించారు. అదేవిధంగా రాజనపల్లి గ్రామానికి చెందిన కోరుకొప్పుల వెంకటమల్లు ఆదివారం మృతి చెందినట్లు తెలుసుకున్న లింగారెడ్డి ఆ గ్రామానికి వెళ్లి వెంకటమల్లు మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియ ఖరు ్చల నిమిత్తం ఆర్థికసాయమందించారు. పిఏసిఎస్ చైర్మన్ వెంట మాజీ డైరెక్టర్ అన్న వెంకన్న, బొల్లెపెల్లి ఉపసర్పంచ్ చల్ల వెంకట్‌రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చల్ల వెంకట్‌రెడ్డి, సురేష్ ఉన్నారు.

# కోట్లు కొల్లగొట్టిన వంతెన..!

**-అడవి బిడ్డలకు తప్పని రవాణా కష్టాలు -నాణ్యత లేకుండా పనులు చేయడమే కారణం -ఏడాది కాలంగా పట్టించుకోని అధికారులు -ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ -మేడారం జాతర వస్తేనే వంతెన పనులకు మోక్షం**



**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలకు వెళ్ళాలంటేనే వాగులు దాటడం కష్టంగా మారిందంటున్నారు ప్రజలు. వర్షాకాలం వస్తే వాగులు పొంగి ప్రవహించడం నిత్యావసర సరుకుల కోసం వాగులు దాటి రావాల్సి వస్తుంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం సమీపంలోని దొడ్ల గ్రామానికి సమీపంలో వాగుపై నిర్మించిన వంతెన కూలిపోయింది. పొరుగు రాష్ట్రాల నుండి మేడారం జాతరకు రావాలంటే రవాణా మార్గం కష్టంగా మారింది. రూ.4కోట్లతో నిర్మించిన వంతెన అర్ధాంతరంగా కూలిపోయింది. మేడారం వచ్చే భక్తులు వాగు దాటి రావాలంటే ఇబ్బందికరంగా మారింది. వంతెన పనులు నిర్మించడం, కాంట్రాక్టర్‌లు ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. పనులు చేపట్టిన సమయం నుండి వంతెన పనులు నాణ్యత లేకుండా చేయడం వల్ల వంతెన కూలింది. దీంతో పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతూ రావాల్సి వస్తుంది. సంబంధిత శాఖ అధికారులు కూడా ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి గోదావరి దాటి అడవి మార్గాల గుండా దొడ్ల వాగు దాటి వస్తుంటారు. భక్తుల సౌకర్యం కోసం గత జాతరలోనే వంతెన నిర్మాణం కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ పనులు చేపట్టి కంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేసి వదిలేశారు. వచ్చే ఏడారి మహా జాతరకు కూడా వంతెన కూలిన పనులను మరమ్మత్తు పనులు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా తెలుస్తుందంటున్నారు. మేడారంలోని భక్తులు మేడారం సమీపంలోని ఐలాపురం, కొత్తూరు, ఏటూరునాగారం మండలంలోని తుపాకుల గూపాలగూడెం, దేవాదుల తుపాకులగూడెం ఆ ఏరియాలల నుండి పొరుగు రాష్ట్రాల భక్తులు వాహనాల ద్వారా ఊరట్టంగా చేరుకుంటారు. వంతెన కూలడం మూరంగా మేడారంకు ప్రతి రోజు వచ్చే భక్తులు రాలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కూలీన వంతెనను మరమ్మత్తులు చేపడితే పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు మేడారం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఈ దారికి ఎట్లా వెళ్లాలి సారు..?

**-ప్రమాదపుటంచున ఉన్న దారిపై నిర్లక్ష్యమేల..?**

**-నిద్రమత్తులో ఉన్న అధికారులు మేలుకొనేది ఎప్పుడు అంటూ ప్రజలు ఈసడింపు..?**





**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

163వ జాతీయ రహదారి పసర పోలీస్ స్టేషన్ ప్రక్కన గల సైడ్ డ్రైనేజీపై వేసిన స్లాబ్ పూర్తిగా ధ్వంసమైంది. స్టేషన్ పక్కన ఉన్న వీధిలోకి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ వీధి వెంట వచ్చే వృద్ధులు, పాఠశాలకు వెళ్లే పిల్లలు, వాహనదారులకు పెను ప్రమాదభరితంగా మారింది. చీకట్లో ఎవరైనా కాలినడక అటువైపుగా వస్తే ప్రమాదంలో చిక్కుకున్నట్లే. నిత్యం రద్దీగా ఉండే ఈ వీధి వెంట ఉన్న డ్రైనేజ్‌పై వేసీన స్లాబ్ పగిలిపోయి ప్రమాదపరితంగా దర్శనమిస్తున్న జాతీయ రహదారి అధికారులు గానీ, గ్రామపంచాయతీ సిబ్బంది గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమని, ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏదైనా పెను ప్రమాదం జరగకముందే డ్రైనేజ్‌పై వేసిన స్లబ్ పునర్నిర్మాణం దిశగా చర్యలు తీసుకొని ఎటువంటి ప్రమాదం సంభవించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## 1969-70 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండల కేంద్రంలో 1969-70 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమ నిర్వహణ కొనసాగింది. దాదాపు అందరూ అమ్మమ్మలు, తాతయ్యలు, నానమ్మలు రిటైర్మెంట్ వయసులో ఆనాడు పదవ తరగతిలో చదివిన విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడం అనుభవాలు, జ్ఞాపకాలు పంచుకోవడం నిజంగా ఒక మధుర స్మృతి. ఒకరినొకరు కుశల ప్రశ్నలు వేసుకోవడం, ప్రస్తుత పరిస్థితుల్లో వారి స్థితిగతులను ఒకరికి ఒకరు చెప్పుకోవడం, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం, మండల కేంద్రంలో ఒక అపూర్వ సంఘమంగా పేర్కొనవచ్చు. జీవితంలో వివిధ స్థాయిలో ఉన్న మిగిలిన వీరు ఒక వేదిక మీదికి చేరడం నిజంగా అందరం హర్షించ దగ్గ విషయం. ఇతర బ్యాచ్లకు మీరు మార్గదర్శకులుగా నిలుస్తారని, వీరిని చూసి మరికొంతమంది తాము కూడా జరుపుకోవాలని ఆలోచనలో వస్తారు. ఇలాంటి సమ్మేళనాలను మరిన్ని చూడాలని, ఎక్కడెక్కడ స్థిరపడ్డ సమ్మేళనం రోజు చదువుకున్న పాఠశాలలో ఒక వేదిక మీదకు వచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం నిజంగా ఒక మంచి సదవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు వైకుంఠం, పీఎం ప్రభాకర్, రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్‌లను ఘనంగా సన్మానించారు.

## బీసీ లోన్లు అర్హులకే మంజూరు చేయాలి

**-బీజేపీ మండలాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్**



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**

బీసీ లోన్లను అర్హులకే మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ లోన్టు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే మంజూరు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని అధికారులు గుర్తించి అర్హులకు అందించాలన్నారు. మిగతా మిగతా బీసీ కులాలకు కూడా లోన్లు కేటాయించి అందరికీ న్యాయం చేయాలన్నారు. లోన్ల మంజూరులో పారదర్శకత ప్రదర్శించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం మానుకోవాలన్నారు. ఏమాత్రం అవకతవకలు జరిగిన ఊరుకోమని భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ సీనియర్ నాయకులు కారుఫోతుల యాదగిరి గౌడ్, ప్రణధాన కార్యదర్శి గూడెపు సంతోష్, కాసార్ల సురేష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గువ్వా సాంబయ్య, మండల నాయకులు తంగళ్లపల్లి శ్రీధర్, సోనాసింగ్, గువ్వా శరత్, రూప్ సింగ్, పాపయ్యపల్లి భూత్ అధ్యక్షులు ప్రేమ్ సింగ్, అజ్మీరా రాకేష్, ధరం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




### -పల్లెల్లో చెత్త పేరుకుపోయి
### దుర్గంధం వెదజల్లుతోంది

**మల్హర్‌రావు, జూలై 16, ప్రభాతవార్త**

పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, వార్డు సభ్యులు బండి స్వామి, ఆకుల సది, ఇందారపు సదయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రమైన తాడిచర్ల లోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో పలువురు గ్రామస్థులతో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారని, కరోనా వల్ల చనిపోయిన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు కూడా దరిచేరని, దుర్భర పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు దహన సంస్కరణలు చేసి ప్రాణాలను సైతం లెక్క చేయలేదని గుర్తు చేశారు. అలాంటి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మీనమేషాలు చేయడం దౌర్భాగ్యమని అన్నారు. జీపి సిబ్బంది గత పది రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షకాలంలో నాలల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు చేరి దోమలు, ఈగలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, తదితర విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు బండారి మల్లయ్య, రాజయ్య గౌడ్, కోట దేవేందర్, బందెల పోచయ్య, రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే దృష్టికి తీసుకు రావాలి..

### -ఏటురునాగారం ఐటిడిఏ డిడి పోచం
### -సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కాటారం, జూలై 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆశ్రమ పాఠశాల తనిఖీల్లో భాగంగా ఆదివారం కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను ఏటురునాగారం డిడి పోచం, ఏటిడిఒ దేశీరాం నాయక్ సందర్శించారు. ఈసందర్భంగా నూతన అడ్మిషన్ల వివరాలు, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పాఠశాల రిజిష్టర్లు, స్టోర్, స్టాక్ రిజిష్టర్, సిక్ రూమ్, స్టోర్ రూమ్ జీసిసి సరుకులు, రైస్ వాటి నాణ్యతను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలల్లో కొత్త ఏఎన్‌యం నియామకం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఉన్న వసతుల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థినీలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థినిలతో కలిసి వారు మధ్యాహ్న భోజనాన్ని చేస్తూ తరగతుల నిర్వాహణ పట్ల అడిగి తెలుసుకుంటూ కాసేపు ముచ్చటించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యం.దివ్యశ్రీ, సిఆర్టీ టీచర్ రాజుకుమార్, రెగ్యూలర్ వర్కర్స్, డైలీ వర్కర్స్‌తో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్ మాస్టర్ యం.దివ్యశ్రీ, రాజుకుమార్, హెచ్‌డబ్ల్యూఒ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీపి కార్మికులకు బచ్చు అశోక్ ఆధ్వర్యంలో అన్నదానం

### -మార్కెట్ దారుల ఆధ్వర్యంలో కూరగాయాల వితరణ
### -కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్మికులు

**కాటారం, జూలై 16, ప్రభాతవార్త**

గత 10రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆదివారం కాటారం మండలంలోని పంచాయతీ కార్మికులకు రోజా రాణి కిరాణం నిర్వాహకులు బచ్చు లలిత-అశోక్ గుప్త దంపతులు అన్నదానం నిర్వహించి సహకరించినట్లు పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్ తెలిపారు. అదేవిధంగా కాటారం కూరగాయల మార్కెట్ దుకాణదారులు కూరగాయాలను అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాటారం మండల పంచాయతీ కార్మికులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం మండల పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త



# రైతులు మెలకువలు పాటించి మిర్చి సాగు చేయాలి

**చెన్నూరావుపేట, జూలై 16, ప్రభాతవార్త**

రైతులు మెలకువలు పాటించి మిర్చి సాగు చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని అగ్రికల్చరల్ రిసర్చ్ భాస్కర్ అన్నారు. ఆదివారం గ్రామంలో చిల్లి ప్రొడ్యూసర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వార్షికోత్సవ సభను నరహరి రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంవత్సరం పెట్టుబడి, రాబడులు, రైతులు వాడే పురుగుమందుల కంపెనీల గూర్చి రైతులకు సవివరంగా వివరించారు. అలాగే తిమ్మంపేట చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపును తీసుకురావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణకుల కోమాండ్ల రమణారెడ్డి, సంఘ రైతులు సహారా కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**చెన్నూరావుపేట, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని పుల్లయ్యబోడు గ్రామ పరిధిలోని తండాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మంజూరి అయిన సీసీ రోడ్లను గ్రామ పరిధిలోని అజ్మీరతండా, ధర్మతండాల్లో గ్రామ సర్పంచ్ బోడనమ్మునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎంపిటిసి నిధుల ద్వారా రోడ్డు పనులు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలపరిమితి ముగిసిన అధ్యక్షుడు..!

### - పరకాల వక్ఫ్‌బోర్డు వింత లీలలు!
### - ఇక్కడ మసీదు కమిటీకి ముగ్గురు అధ్యక్షులు
### - చోద్యం చూస్తున్న వక్ఫ్‌బోర్డు

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల సమీదు కమిటీ(వక్ఫ్ బోర్డు ఆధీనంలోనిది)కి ముగ్గురు అధ్యక్షులుగా చెప్పుకుంటున్నారు. అసలు వక్ఫ్ బోర్డు ఆధీనంలోని మసీదు కమిటీకి అధ్యక్షుడు ఎవరనేది ఇక్కడ ప్రశ్నార్థకం. పరకాల వక్ఫ్ మేనేజింగ్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా తనేనని ఒకరు 2020 నుంచి నవంబర్ 2022 వరకు పదవి బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి తన పదవి కాలం ముగిసినప్పటికీ తానే అధ్యక్షుడిని అని అంటున్నాడని ఆ కమిటీలోని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ చేయడం గమనార్హం. ఆ కమిటీలో కార్యదర్శిగా కొనసాగిన వ్యక్తితో మసీదు కమిటీ ఆధీనంలోని మడిగిల అద్దెదారుల నుంచి కారియి వాసులు చేశాడని ఆ కార్యదర్శి సోషల్ మీడియాల్లో వైరల్ చేయడం గమనార్హం. గత రెండు దశాబ్దాలుగా కమిటీ అధ్యక్షుడిగా చలామణి అవుతున్న వ్యక్తి మసీదు మడిగల(రూంల) వారి నుంచి కిరాయి వసూలు చేసి ఇమామ్, మౌజలకు వేతనాలు, కరెంటు బిల్లులు తెలుస్తున్నారని స్థానిక ముస్లింలు చెబుతున్నారు. మరొక వ్యక్తి కూడా తనకే అధ్యక్ష పదవి ఎమ్మెల్యే ఇప్పించారని చెప్పుకోవడం ఇక్కడి ముస్లింలలో చర్చనీయాంశంగా మారింది. కాగా కాలపరిమితి ముగిసిన అధ్యక్షుడు తనతో ఇప్పటి వరకు రసీదు పుస్తకాల ద్వారా రూ.2.50 లక్షల ద్వాకా వసూలు చేయించి సొంతానికి వాడుకున్నాడని కార్యదర్శి సోషల్ మీడియాలో ఆరోపించడం గమనార్హం. మరోవైపు పరకాల పట్టణానికి చెందిన ముస్లింలు, ఓటర్ లిస్ట్ తయారు చేసి వక్ఫ్‌బోర్డుకు అందించడం జరిగిందని చెబుతున్నారు. అయినా కిరాయిదారులకు వక్ఫ్‌బోర్డు నుంచి అద్దె చెల్లించడం లేదంటూ నోటీసులు వస్తున్నాయని ముస్లిం వర్గంలోని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా ఒక ప్రాంతానికి చెందిన వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ముగ్గురు అధ్యక్షులు అవసరమా అని మిగతా దేవాదాయ శాఖకు చెందిన వారు విస్మయం వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటికే పరకాల పెద్ద ఖబరస్థాన్, ఈద్గా మసీదు ప్రాంతం ఆక్రమనకు గురి అయిందని స్థానిక ముస్లింలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు



**మల్హర్‌రావు, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు ప్రధాన రహదారిపై కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో ఆది వారం విస్తృతంగా వాహనాల తనిఖీలను నిర్వహించారు. లపువురు అనుమానితుల వాహనాల పత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరదాని ప్రజలకు వాహన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, రాష్ డ్రైవింగ్‌తో పాటు మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వారివెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలి : నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు చేరవేసి చైతన్యవంతులను చేయాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ 49వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్ ఆధ్వర్యంలో డివిజన్ బూత్ కమిటీ, డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలకు ప్రజలకు చేవేసి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. డివిజన్ అధ్యక్షులు డివిజన్లలో తిరుగుతూ డివిజన్లో పేరుకపోయిన సమస్యలను తెలియజేయాలన్నారు. తెలంగాణ వస్తే ప్రజల బ్రతుకులు మారుతాయని, బాదలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ ఇచ్చింది ఏమి లేదన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఆయింట్‌మెంట్



పూసిండు, పోరాడి సాధించుకున్న తెలంగానలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్పా. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసిఆర్‌ను గద్దెదించే సమయం ఆసన్నమయిందన్నరు. ప్రభుత్వంపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుంది. సార్వత్రిక ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నందున కార్యకర్తలందరు ఇప్పటి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేయాలన్నారు. కష్టపడే వారికి పార్టీ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహ్యాలను నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎప్పుడు అండగా ఉంటానని చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఈ తెలంగాణను కుటుంబం చేతిలో పెట్టిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలను మోసం చేసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ అజీజ్, జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అద్యక్షుడు పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, అంబేద్కర్ రాజు, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్‌నేహాల్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దీపక్‌రెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు కే.మల్లారెడ్డి, నాగపురి కిరణ్, అరుణదేవి తదితరులు పాల్గొన్నారు.




## బిక్షాటన చేసి నిరసన తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు



పర్వతగిరి, జులై 16, ప్రభాతవార్త

పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరింది. పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వరకు అన్ని షాపులు తిరుగుతూ బిక్షాటన చేసి పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. నూతనంగా మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టి సిబ్బందికి మరిన్ని ఇబ్బందులు తలపెట్టారని వాపోయారు. గత పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్థానికుడైనా పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం సిబ్బంది సమస్యలను విస్మారించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 20వేలు చెల్లించాలని కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలోని ఒకరికి బేషరతుగా ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు జేఏసీ మండల గౌరవ అద్యక్షులు దొమ్మాటి వెంకన్న, మండల అధ్యక్షులు నకిరెకంటి రాంచందర్, కొయ్యాడ ప్రభాకర్, రజిని బాబు, గజ్జల మౌనిక, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 57వ డివిజన్‌లో సాధారణ ఉచిత వైద్య శిబిరం



ప్రభాతవార్త- హన్మకొండ:

పట్టణంలోని 57వ డివిజన్ వాజపేయినగర్‌లో వర్ష స్పెషలిటీ క్లినిక్ డా.జీ.మధుకర్ సహకారంతో బిజెపి నాయకులు శివరాం నేతృత్వంలో సాదారణ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిభిరంలో మహిళలకు,వృద్దులకు ఎఫ్‌బీఎస్ పీఎల్‌బీఎస్, షుగర్‌టెస్ట్, బీపీ సాధారణ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న డా.జీ మధుకర్‌ని వారి సిబ్బందిని, బిజెపి నాయకులు శివారంను సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయన సందర్భంగా నగరంలోని సుమారు 90 మురికి వాడల్లో పేద ప్రజలు అనేక సీజనల్ వ్యాదులతో బాధపడుతున్నారని దాన్ని గ్రహించి మీరు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో ఇదే స్పూర్తితో మరికొందరు వైద్యులు ముందుకొచ్చి పేదలకు సేవ చేసే ఆలోచన చేయ్యాలని అన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బిజెపి నాయకులు అశోక్, తిరుపతిరెడ్డి, దినేష్, సతీష్‌రెడ్డి, భరత్, రూప్‌సింగ్, లక్ష్మణ్, గణేష్, రేవంత్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్‌లలో గుబులు!

### వ్యసన పరుల బాధలు ప్రభాతవార్త ఎఫెక్ట్

పరకాల- ప్రభాతవార్త

పరకాల ప్రాంతంలో గంజాయి సరఫరా చేసే వారిలో గుబులు రాజుకుంది. దాంతో వ్యసనపరులకు ఇబ్బందికరంగా మారింది. అయితే గంజాయి సరఫరా దారులు బహిరంగంగా కాకుండా సైఫన్ పద్దతిలో వ్యసన పరులకు గంజాయి అందిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం వార్త దినపత్రికలో గురువారం ఎంజాయ్... స్మోకింగ్ విత్ గంజాయి అనే శీర్షికను ప్రచురితమైంది. ఇప్పటికే పరకాల ప్రాంతంలో గంజాయి విక్రయించే కొందరు కనిపించకుండా పోవడం గమనార్హం. మరికొందరు చాటు మాటుగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు సమాచారం. గంజాయి వ్యసనానికి బానిసలైన యువత గుట్టు చప్పుడు కాకుండా తమకు గతంలో గంజాయి అందించే వారి నుంచి సేకరిస్తున్నట్లు సమాచారం. పరకాల ప్రాంతంలో గంజాయితో ఎంజాయ్ చేసే ప్రదేశాలైన పరకాల-నాగారం, గ్రామల శివారులోని పైడిపల్లి చెరువు వద్ద పరకాల నడిబొడ్డున గల దామెర చెరువు శిఖం ప్రాంతంలోని అడ్డాల్లో గంజాయి సేవించే వారు తమ అడ్డాలను మార్చి వేశారు. దీంతో గంజాయి వ్యసనపరులు ముందస్తుగానే గంజాయిని నిలువ చేసుకున్నట్లు సమాచారం.

## యాదవ యుద్ధబేరిని జయప్రదం చేయండి



ప్రభాతవార్త- హన్మకొండ:

రాజకీయాల్లో యాదవుల వాటాను డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరుగు యుద్ధ బేరిని జయప్రదం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అద్యక్షులు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్‌యాదవ్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రం వడ్డెపల్లి, శ్రీనగర్ కాలనీలో ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు తుత్తురు రవియాదవ్ అధ్యక్షతన ఆదివారం జనిగిన రౌండ్ టౌబుల్ సమావేశం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవ జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాలతో పాటు రాజకీయాల్లో వాటా కోసం యాదవులు ఐక్యంగా పోరాడిన నాడే సాధించుకోగలగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరియాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బనుక సిద్దిరాజ్ యాదవ్ మాట్లాడుతూ యాదవ యుద్ధబేరికి యాదవులు లక్షలాదిగా తరలివచ్చి మన హక్కులపై గర్జించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ముంచుకోస్తున్న తరుణంలో యాదువుల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వాట కోసం ఉద్యమించాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న యాదవ సంఘాలన్నింటిని ఏకతాటిపైకి తేవాలన్నారు.

## జిపి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడిపి ఇంఛార్జ్



పర్వతగిరి, జులై 16, ప్రభాతవార్త

పర్వతగిరి మండల పనరిషత్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు,ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె 11వ రోజు టిడిపి వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ చాడ మరియా సురేఖ మద్దతు ప్రకటించారు.పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట పరిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మె ప్రాంతంలో కూర్చుని వారితో ముచ్చటించారు.ఈ సందర్భంగా చాడ మరియా సురేఖ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం కనీసం వేతనం అమలు చేయడం లేదన్నారు.నూతనంగా మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టి సిబ్బందికి మరిన్ని ఇబ్బందులు తలపెట్టారని వాపోయారు.గత 10 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,స్థానికుడైన పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సైతం సిబ్బంది సమస్యలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వర్ధన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న సమ్మెకు సమాధానం చెప్పాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు టీడీపీ పార్టీ అన్ని రకాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాదాసి సమ్మయ్య, జీపీ కార్మికులు జేఏసీ మండల గౌరవ అధ్యక్షులు దొమ్మాటి వెంకన్న, మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్, కొయ్యల ప్రభాకర్, చీదురు రజినిబాలు, గజ్జల మౌనిక, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రభాతవార్త- హన్మకొండ:



పది పరిక్షల్లో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్ధులకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి మెమో ంటోలు అందించారు. ఈ కార్యక్ర మంలో రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి అద్యక్షులు ఎంరాములుకు, ప్రధాన కార్యదర్శి ఎం.దశరథం, కోశాధికారి యస్.సోమయ్య, కార్యవర్గ సభ్యులు ధర్మారం శోభన్, రాఘవులు, సట్ల రామనాథంలు ఉన్నారు.

# నర్సంపేటలో టిఫిన్ బైటేక్ కార్యక్రమం



**నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన సద్దుల సామూహిక సమవేశంలో భాగంగా ఆదివారం నర్సంపేటలో టిఫిన్ బైటెక్ కార్యక్రమం మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగాగా పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతీయ జనతా పార్టీ ఈ దేశ సంస్కృతి, సాంప్రదాయం, సమగ్రతను కాపాడే పార్టీ అందులో భాగంగానే మన సంస్కృతి జీవన విధానమైన ఈ సద్దుల సమావేశాన్ని బిజెపి కార్య కర్తలు అందరు కలిసి ఒకే కుటుంబ సభ్యులుగా ఐక్యమత్యంగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. బిజెపి కార్యకర్త రాజకీయాలకు కాకుండా ఒక కుటుంబంగా ఉండాలనే ఉద్దేశంతోటి వారి కుటుంబ జీవన శైలిలో చిన్న, పెద్ద, తారతమ్యం లేకుండా మన కుటుంబంలో అందరిని ఒకరికొకరు గౌరవించు కుంటూ ఒకే కుటుంబంలా ఉంటూ ఇటు సంస్కృతిని, అటు పార్టీని ప్రజల్లోకి తీసుకుపోయి తెలంగాణలో పార్టీ జెండా ఎగిరే విధంగా పార్టీ కార్యకర్తలు అందరు ఐక్యమత్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం ఆర్థిక సవలంబానా అందిస్తూ సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ ప్రజా రంజకా రామరాజ్యన్ని అందించాలంటే అది బిజెపి వల్లే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, నేత జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, గటిక అజయ్, పట్టణ అధ్యక్షులు బాల్నే, జగన్‌నేత, జిల్లా మహిళా అధికార ప్రతినిధి, చిలువేరు రమేష్, రజిని, నేత, కొాపెల్లి రాజునేత, చింతం విజయరాణి, వజినపల్లి శారదా, సుంకరనేని జానకమ్మ, పృద్వి, మల్లన్న, రేవూరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల జిమ్మిక్కులో భాగంగానే పోడు భూములకు

# పట్టాలు బీసీలకు లక్ష ఆర్థిక సాయం

**- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే పోడు భూములకు పట్టాలు, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా చేయి చేయి కలుపుదాం రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందాం అని నినాదంతో కొనసాగుతున్న యాత్ర నర్సంపేట నియోజకవర్గంలో నర్సంపేట మండలంలో ఆకులతండా, ఇటుకాలపల్లి, నర్సింగాపురం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ రాభోయే నాలుగు నెలలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నందు వలన ఏదైతే ఇప్పుడు ముందుకు తీసుకు వచ్చినటువంటి ఈ బీసీలకు లక్ష ఆర్థిక సాయం కానివ్వండి పోడు భూములకు పట్టాలు ఇవ్వడం పూర్తిగా రాభోయే ఎన్నికలలో జిమ్మిక్కు కోసమే చేయడం జరుగుతుందని గడిచిన 9 సంవత్సరాలుగా బీసీల పట్ల గానీ, అండి ఎస్టీల పట్ల కాని, ఎస్సీల పట్ల గానీ మెతక వైఖరి చూపుతూ నేడు ఎన్నికల సందర్భంగా లక్ష ఆర్థిక సాయం కానీ, పోడు పట్టాల భూములు ఇవ్వడం జరుగుతుంది మళ్లీ గత తొమ్మిది సంవత్సరాలుగా రానటువంటి ఆలోచన ఈ నెలలో రావడానికి గల కారణం ముఖ్యంగా



ఎన్నికలు అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. గత రెండు పర్యాయాలుగా అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు గానీ బీసీలు, ఎస్సీల పట్ల ఏ విధమైన సహాయ సహకారాలు అందించకుండా విస్మరించిన మాట వాస్తవమన్నారు.

# అనిల్ కుమార్ దేశ్‌ముఖ్‌పై దాడి సరైనది కాదు



**నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త**
అన్యాయాన్ని ప్రశ్నించినందుకు జనసైనికుడు అనిల్‌కుమార్ దేశ్‌ముఖ్‌పై అధికార పార్టీ గ్రామ సర్పంచ్ అతని అనుచరుల యొక్క దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేనా పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటి యాదవ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురివి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో ఈ నెల 3న ముత్యాలమ్మగుడి నిర్మాణ శంకుస్థాపన సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ బజ్జురి వెంకట్‌రెడ్డి వార్డు సభ్యుడిని వేదికపై పిలిచి ఉప సర్పంచిని పిలవకుండా అవమానించారని అనిల్‌కుమార్ సర్పంచ్‌ని ప్రశ్నించడంతో, వాగ్వా దం జరగడంతో ఈ కార్యక్రమంలో అనిల్ సర్పంచ్‌పై స్థానికులు కురవి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో కోపం పెంచుకున్న సర్పంచ్ అతనిఅనుచరులు శుక్రవారం సాయంత్రం అయ్యగారిపల్లి గ్రామంలో అనిల్ ఇంటికి వెళ్లి అతనిపై భౌతికంగా దాడి చేసి, అతని కుటుంబ సభ్యులను నానా దుర్భాషలాడుతూ బెదిరించాడు. ఈ సంఘటనను తెలుసుకున్న జనసేనా పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేర్గు శివకోటి యాదవ్ అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాల గురించి రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్‌గౌడ్‌కి వివరించారు. అనిల్‌ని పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు ఒర్సు రాజేందర్, కొమ్ము రంజిత్, డోర్నకల్ నియోజకవర్గ జనసైనికులు అడిదల సాగర్, గణేష్, సాయి, సంతోష్ తదితరులు ఉన్నారు.

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమ్మె కొనసాగిస్తాం

**- జిల్లా ప్రధాన కార్యద ర్శి అశోక్**

**చెన్నారావుపేట, జులై 16, ప్రభాతవార్త**
ఎన్ని ఆటంకాలు బెదిరింపులు చేసినప్పటికి తాము సమ్మెను నిరంతరం కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్లు నెరవేరాలంటూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవదిక సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న పారిశుద్ధ్య కార్మికులు తమ నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి రాత్రి వరకు పారిశుద్ధ్య పనులు చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. చాలిచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఇలాంటి క్రమంలో తాము సమ్మెకు దిగి డిమాండ్లు సాధించుకునేంత వరకు ఉద్యమిస్తామన్నారు. ఇందులో భాగంగానే జేఏసీ ఇచ్చిన పిలుపు ఈ నెల 18న ఎమ్మెల్యే ఇండ్ల ఎదుట దర్నా, కలెక్టరేట్ ముట్టడి చేపడుతామన్నారు. ఆపై అత్యవసర సేవలు రద్దు చేయించి పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. ఇందుకు పారిశుద్ధ్య కార్మికులంతా



ఐక్యత చాటుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కంచ దూడయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజు, పాషా, ఉపాధ్యక్షుడు పుటికెల ప్రభాకర్, ఉపేందర్, వినయ్, శ్రీను, రమేష్, ఉపేందర్, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ**



**నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో సమ్మె నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వరంగల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటూరుపల్లి సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి నెరవేర్చాలని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేయక గ్రామాలలో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నర్సంపేట మండల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారంగా గుంటూరుపల్లి సర్పంచ్ గ్రామ పంచాయతీ సిబ్బందికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నర్సంపేట మండల గ్రామ పంచాయతీ కార్మిక జేఏసీ అధ్యక్షులు పొన్నం ఆనందం మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వఒ ఒప్పుకొని సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో నర్సంపేట మండల జెఏసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా బాధ్యుడు జన్ను శ్రీను, కమిటీ సభ్యులు యాకుబ్, కృష్ణ, చిన్న సదానందం, మహేందర్, రమేష్ పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో గౌడ కులస్తుల వనభోజనాల సందడి



**చెన్నారావుపేట, జులై 16, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో గౌడ కులస్తులు వనభోజనాలకు తరళివెళ్లారు. వారంతా పిల్లా పాపలతో కుటుంబ సభ్యులతో గ్రామ సమీపంలోకి వనభోజనాల సందడి చేశారు. పాడిపంటలు, పిల్లాపాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ వారు వారియొక్క కులదైవమైన కంఠ మహేశ్వరస్వామిని వేడుకున్నారు. అలాగే వన దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారంతా వనభోజనాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు జోరు వీరయ్య, మండల గౌరవ అద్యక్షుడు జోరు మల్లయ్య, దొంతి శ్రీను, మాచర్ల ఎల్లగౌడ్, బొనగాల రమేష్, గొడిశాల సురేందర్, వడ్లకొండ రాజు, సంకటి చంద్రమౌళి, దొంతి సంతోష్, రాజేంద్రప్రసాద్, తాళ్లపెల్లి చంద్రమౌళి, గాదగోని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### బోనాలెత్తిన పరకాల..!

# సందడి చేసిన దేవుని జంపయ్య బృందం

**పరకాల, జులై 16, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలో మహంకాళి అమ్మవారి బోనాల సందడి ఆదివారం ఘనంగా జరిగింది. డప్పుల దరువులు, పోతరాజులు విన్యాసాల మధ్య భోనాలతో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి నైవేద్యంను సమర్పించారు. పట్టణంలో మధాయహ్నం నుంచే భోనాల సందడి షురూ అయింది. అమ్మవారి ఆలయానికి భక్తులు తరలివచ్చి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి యేడు బోనాల పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నామని భక్తులు తెలిపారు. ఈ భోనాల ఉత్సవంలో ట్రాన్స్‌జెండర్లు కూడా పాల్గొని బోనాలను మహంకాళి అమ్మవారి దేవాలయానికి తీసుకెళ్లారు. బోనాల సందర్భంగా ట్రాన్స్‌జెండర్లు స్థానిక బస్‌స్టేషన్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సవాన్ని నిర్వహించారు. తదుపరి మహంకాళి గుడి వద్ద బోనాలను అమ్మవారి వద్ద ఉంచి పూజలు చేశారు.





## 23న కేంద్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కొరకు అవగాహన సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :**

ఈనెల 23న కేంద్ర డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కొరకు తెలంగాణ డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ అసోసియేషన్, పల్లవి బానోతు మెమోరియల్ ట్రస్టు వారు సంయుక్తంగా కేంద్ర డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కొరకు అవగాహన సదస్సు ఆన్‌లైన్ వేబినార్ ద్వారా నిర్వహిస్తున్నారని ఆచార్య సమ్మయ్య తెలిపారు. బి ఫార్మసీ విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసీ కళాశాలకు వచ్చిన డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కోటేశ్వరరావుకు పూలబోకే ఇచ్చి శాలువతో సన్మానించారు. కేంద్ర డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కోసం అవగాహన సదస్సు ఆన్‌లైన్ వెబ్నర్ ద్వారా తెలంగాణ డ్రగ్స్ కంట్రోలర్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ, పల్లవి బానోత్ మెమోరియల్ ట్రస్టు వారు సంయుక్తంగా నిర్వహించే సదస్సుకు వక్తలుగా ఆగ్రా ముఖ్య అభివృద్ధి అధికారి ఏ మణికందన్ ఏఐఎస్, ఇండియా డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డా.రామ్‌కిషన్ ఆన్‌లైన్‌లో హాజరవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇపనపటి నుంచి పరీక్షలకోసం సిద్ధం కావాలని తెలియచేశారు. కార్యక్రమంలో డాక్టర్ జైపాల్‌రెడ్డి, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి బొట్ల మనోహర్, వినయ్‌కుమార్, విఘ్నేశ్వర్, తిరుపతి, రామకృష్ణ పాల్గొన్నారు.



## అధికారుల తీరుతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన ప్రజలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని పోతుగల్ పిహెచ్‌సిలో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనులు నాణ్యతా లోపంతో జరుగుతున్నా మండల, జిల్లా స్థాయి అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోతుగల్ వాసి పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంత నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో పనులు జరుగుతున్న అధికారులు దృష్టి పెట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ముస్తాబాద్ వాసి ఓరుగంటి తిరుపతి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయడంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసే వరకు అధికారులు ఏం చేస్తున్నారని, కార్యక్రమంలో బుర్ర రాములు, చీకోటి మహేష్ తదితరులున్నారు.

# వేల్పుల ఓదెలు కుటుంబానికి మొగుళ్ల పరామర్శ

**వెంకటాపూర్, జూలై 16, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని రాజేశ్వర్ రావుపల్లె గ్రామానికి చెందిన వేల్పుల ఓదెలు యాదవ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా స్థానిక కేశవాపూర్ ఎంపీటీసీ తొగరు అశోక్‌తో కలిసి వారి కుటుంబాన్ని పరా మర్శించి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ ఆత్మీయులైన ఓదెలు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్పాల శ్రీనివాస్ యాదవ్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బొచ్చు రాజేందర్, గ్రామస్తులు వేములపల్లి కొమురయ్య, పెద్దపల్లి మొగిలి, ఒజ్జల ఓదెలు, అశోక్ పాల్గొని నివాళులర్పించారు.



# ములుగు వార్త

## మంత్రి సత్యవతిని కలిసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, జూలై 16, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠి ఆదివారం హైదరా బాద్ బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మంత్రి ఇలా త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ఉద్యోగ విధుల నిర్వహణలో ప్రజల మెప్పు పొందాలని జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి సత్యవతి రాథోడ్ సూచించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాలతో మంత్రి కొద్దిసేపు జిల్లాలలోని సమస్యల గురించి చర్చించారు.

## మద్దతు కూడగట్టుకుంటున్న మానేశ్వర్ రావు



**ములుగు, జూలై 16, ప్రభాతవార్త :**

పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాడ్వాయి మండలానికి చెందిన పాయం మానేశ్వర్ రావు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నాడు. అందులో భాగంగానే ఆయన గత కొద్ది నెలలుగా ములుగు జిల్లాలలోని వివిధ మండలాల్లో పర్యటిస్తూ పలువురిని కలుస్తూ వారి మద్ధతును కూడగట్టుకుంటున్నారు. ములుగు జిల్లాలోని కొత్తగూడ మండలంలో ఆదివారం పర్యటించి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనిబోయిన వేణు యాదవ్‌ను, గుంజేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ రజిత రమేష్‌ను, గోపాలపురం సర్పంచ్ పూనెం సాయమ్మ, బత్తులపల్లి సర్పంచ్ ఈసం కాంతమ్మ, తాటివారి పల్లి సర్పంచ్ ఇర్ప నర్సమ్మ, ఎలుబెల్లి ఎంపీటీసీ మోకాళ్ల వెంకటేశ్ దంపతులతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులను కలిసి ఎమ్మెల్యే టికెట్ కోసం తనకు మద్ధతివ్వాలని కోరారు. గతంలో ములుగు, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, వెంకటాపూర్ మండలంలో పర్యటించి పలువురి బిఆర్ఎస్ నాయకులను కలిసి వారి మద్ధతు కోసం అభ్యర్థించారు.

# శంకర్‌నాయక్‌కే టికెట్ ఇస్తే మా ఓటు నోటాకే

## ఎమ్మెల్యేపై తిరుగుబాటుదారుల రహస్య సమావేశం

## సమావేశంను నిలువరించడానికి ఏరియాకు బిఆర్ఎస్ శ్రేణులు

## తీవ్ర ఉద్రిక్తత,పోలీసుల రంగప్రవేశంతో ఖాళీచేయించిన వైనం

**నెల్లికుదురు, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని మునిగలవీడు శివారులోని మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు మామిడితోటలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై తిరుగుబాటుదారులు ఆదివారం మానుకోటకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వద్దని, ఉద్యమకారులైన కొత్తవారికి అవకాశం కల్పించాలని కోరుతూ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కొందరు రహస్య సమావేశం నిర్వహించుకోవాలని మామిడి తోటలో టెంట్లు,కుర్చీలు వేసుకుని సిద్ధం అవుతున్న క్రమంలో,విషయం తెల్సుకున్న బిఆర్ఎస్ శ్రేణులు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పలువురు నాయకులు సమావేశం నిర్వహించుకునే మామిడితోట శివారు మదనతుర్తి స్టేజ్ పరిసరాల్లోని రోడ్డుపై వేచి ఉండటంతో

ఎమ్మెల్యే శంకర్ నాయక్ వద్దని అసమ్మతి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మద్దతుగా సమ్మతి వర్గాల మధ్య పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి మామిడితోటలో సమావేశంను ఖాళీ చేయించడంతోపాటు,రోడ్డుపై ఉన్న జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డితోపాటు పలువురు నేతలకు పోలీసులు నచ్చచెప్పి సంఘటన స్థలంనుండి పంపించారు. ఇదిఇలా ఉండగా

సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఖాళీ చేయిస్తున్న క్రమంలో ఓ వైపు హడావుడిగా అసమ్మతి వర్గ నాయకులు ఏర్పాటుచేసిన విలేకరు సమావేశం మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు అధ్యక్షతన ఉద్యమనాయకులు జిలుకర యాలాద్రీతోపాటు పలువురు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ....వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్వచ్ఛంధంగా తప్పుకోవాలని, ఒక వేళ అదిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇస్తే మా ఓటు నోటాకు వేస్తామని,ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వేయమన్నారు.ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై మాకు వ్యక్తిగత కక్ష్యలు ఏమిలేవన్నారు.మేము మానుకోటలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ చూడలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ మానుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆగడాలతో ప్రజలు విసుకుచెంది,ఆయన పేరు చెప్తెనే ప్రజలు వ్యతిరేకించే పరిస్థితిలో ఉన్నారని,అందుకే పార్టీ గెలుపుకోసం శంకర్‌నాయక్ వద్దని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ ఉపేందర్,గోవగాని యాకన్న, కొప్పు శ్రీనివాస్, కనకం మహేందర్,రేసు వెంకన్న, గంజి శ్రీను, దాసరి ప్రకాష్,కొత్తపెల్లి రాములు, పగడిపెల్లి రాములు, దేవోజీ,బాలాజీ నాయక్,గండు రమేష్, కొయ్యేడి వెంకన్న, పిట్టల కృష్ణయ్య, బూర్గుల అశోక్,పోతరాజు యాకన్న,వెంకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.





# ఐకమత్యం తో ముందుకు సాగాలి



**తొర్రూరు,జులై 16,ప్రభాతవార్త**

తొర్రూరు డివిజన్ కేంద్రము లోని స్థానిక మున్సిపాలిటీలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని జలకం శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పాటిమీద దేవాలయం లో మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం,కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైన సాధించుకోవచ్చు అని కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వ్యవసాయమే ప్రధాన వృత్తిగా మున్నూరు కాపు కులస్తులు జీవిస్తున్నారని కాపు బిడ్డలంత రైతు బిడ్డలని అన్నారు.23వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్క కాపు బిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే మున్నూరు కాపు సభ్యత్వం 30 మందిని తీసుకోవడం జరిగిందని పరపతి సంఘంలో 12,మంది సభ్యులు చేరారని అన్నారు.ఇదే స్ఫూర్తితో కాపు కులస్తులందరు ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పు తిరుమలయ్య, ఆకుల పుల్లయ్య,కొమ్ము దేవేందర్, మూల చంద్రశేఖర్, గడల శ్రీనివాస్, సలుగు నాగన్న, సలుగు నర్సయ్య, ఆకుతోట యాకన్న, గాండ్ల వెంకన్న, మారుపెల్లి రవికుమార్, సుకన్య పాలిశెట్టి శ్రీనివాసరావు, జలకం శివకుమార్, జలకం నవీన్, బల్లకారి సోమయ్య, మలిశెట్టి యాకయ్య, పుప్పాల కిరణ్ పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు




**నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త**

సమస్యల వలయంలో సంక్షేమ హస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయని నర్సంపేట ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలో కొయ్యల మోహన్ అధ్యక్షతన సంక్షేమ హాస్టల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట పట్టణ కార్యదర్శి పైసా గణేష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్ఎంఎస్ హాస్టల్లో ఇక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఎస్ఎంఎస్ హాస్టల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. ప్రస్తుతం వర్షాకాల సమయంలో వర్షాలు పడుతున్నందున మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడం వలన అనేక రకాలైనటువంటి వ్యాధులు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరం లాంటివి విద్యార్థులకు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. బాత్రూంలోకి పీచుపట్టినటువంటి గోడలు ఉన్నాయి. వాటిని శుభ్రం చేయకపోవడం వల్ల అనేక రకాలైన రోగాల భారిన పడుతున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రవీణ్‌రామ్, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికే గుర్తింపు..

## ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డి, డీఈవో రాము



**జనగామ టౌన్, జూలై 16 ప్రభాతవార్త :**

సమాజంలో ఏరంగంలోనైనా పనిచేసే వారికే తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డి, జనగామ జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు. ఆదివారం జనగామలోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరుపున భాస్కరుని పృధ్వీరాజ్‌ను వ్యాసపౌర్ణమి సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి సన్మానం చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డి, జనగామ జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము మాట్లాడుతూ ఏ వృత్తిలోనైనా అంకితభావంతో పనిచేసినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. అలాంటి కోవలోకే పృధ్వీరాజు వస్తాడని వారు కొనియాడారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సీఎం శరత్కళ, అంబదాసులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ముశిని వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు గృహవినియోగానికి విద్యుత్‌మీటర్లు తీసుకోవాలి



**కొడకండ్ల, జూలై 16 ప్రభాతవార్త :**

మండలంలోని ఏడునూతల గ్రామ పంచాయతీ పరిధిలోని జమ్మికుంట తండాను ఆదివారం సందర్శించిన విద్యుత్ ఘన్‌పూర్ డివిజన్ ఇంజనీర్ మాలోతు హుస్సేన్‌నాయక్ తండావాసులతో మాట్లాడుతూ తండావాసులు ప్రతీ ఒక్కరు గృహ వినియోగానికి విద్యుత్ మీటరు తీసుకుని విద్యుత్‌ను వాడాల్సిందిగా కోరారు. మీటర్‌కోసం ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు తమ గ్రామపంచాయతీ పత్రం సహా కులధ్రువీకరణపత్రం జతపరిచి రూ.1050చెల్లించి మీటరు భిగించుకుని మాత్రమే విద్యుత్‌ను వాడాలని కోరారు. వాడకం దారులకు నెలకు 101యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం నుంచి సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ కాలనీవాసులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ రాములు, లైన్‌మెన్‌లు, ఏఎల్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటిసరఫరా బంద్

## ధర్మసాగర్‌యందు కొనసాగుతున్న మిషన్ భగీరథ ట్యాంక్‌లైన్ మరమ్మత్తు పనులు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో రెండు రోజుల పాటు 17, 18 తేదిలలో(సోమ, మంగళ వారాల్లో) నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ. రాజయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసాగర్ యందు మిషన్ భగీరథకు చెందిన ట్యాంక్‌లైన్ దెబ్బతిన్నందున అట్టి పనులకు సంబంధించిన మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలోని ప్రాంతాలైన తిమ్మాపూర్, కరీమాబాద్ రంగశాయిపేట, ఉర్సు, శంభునిపేట, శివనగర్, ఖిలావరంగల్, చింతల్, మామునూరు, సింగారం, బొల్లికుంట, బట్టుపల్లి, కడిపికొండ, రామ్‌పేట, రాంపూర్, మడికొండ, ప్రాంతాలలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని కావున అట్టి ప్రాంతాల ప్రజలు సహకరించాలని ప్రజలకు ఈఈ విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

## హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



**ఎల్కతుర్తి జూలై16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తుందని ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన భవనానికి 20 లక్షలతో శంకుస్థాపన, సూరారం గ్రామంలో ఒక కోటి 65 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం భూమిపూజ అనంతరం డి.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి పట్టుదలతో వారు రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరు సమాన హక్కులతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ కృషివల్లే అని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే అన్ని గ్రామాలు అభివృద్ధి చేసుకుంటున్నామని ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషంగా ఉన్నారంటే ఆయనే మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్లూరి గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, రైల్వేబోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సర్పంచుల ఫోరం అద్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, మాజీ ఎంపిటిసిలు తంగెడ శాలిని, మేకల కోమల, మహెందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మండల పార్టీ అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు గొల్లె మహెందర్, సీనియర్ నాయకులు పిట్టల మహెందర్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు గొడిశాల వినయ్ గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, వొడిత యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, బిఎ కొమురయ్య, వేముల సమ్మయ్య, వేముల శ్రీనివాస్, బెంకటేశ్ యాదవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేరాలు, బాబు నాగేశ్వర్, సాతూరి చంద్రమౌళి, మండల యూత్ ఉపాద్యక్షులు ఈర కుమార్, తదితరులు పాల్గోన్నారు.




# గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన

## మాజీ ఎంపీ వినోద్ కుమార్



**ఎల్కతుర్తి జూలై16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ శంకుస్థాపన చేసారు. ఈ సంథర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద గ్రామ పంచాయితీ భవనాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి చిన్న పెద్ద గ్రామ పంచాయితీలకు నూతన భవనాలను త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఈ కార్యకమంలో జెడ్.పి చెర్మెన్ సుధీర్ కుమార్, సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీల పోరం కడారిరాజు, సర్పంచుల పోరం మండల అద్యక్షులు భూర్గుల రామారావు, గోల్లే మహేందర్, వై.స్వామి, వెంకటేష్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచలు ఎంపీటీసీలు బి.ఆర్.ఎస్ నాయకుల పాలొ్గన్నారు.

# విధ్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమా

## బిజెపి 40వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు

**వరంగల్ జూలై16 ప్రభాతవార్త:** రేపటితరం విధ్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడితే ఊరుకోబోమని 40వ బిజెపి డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు అన్నారు. ఆదివారం ఉర్సు గుట్ట సమీపంలోని మహాత్మా జ్యోతీభాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల చుట్టూ మురికి నీరు నిల్వతో ధోమల స్వైరవిహారం చేస్తున్నాయని అన్నారు. నియమాలకు విరుద్ధంగా హస్టల్ నిర్వహించడంతో విధ్యార్థులకు ఆరోగ్య రక్షణ కరువైందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రణాలికలు చేస్తుంటే ఇక్కడ మాత్రం పట్టిచ్చుకునే వారే కరువైయ్యారన అన్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనల దృష్ట్యా అప్పటి కలెక్టర్ హస్టల్‌ను పర్యటించి హస్టల్ నిర్మాహన రక్షిత ప్రదేశానికి తరలించాలని ఆధేశించారని హస్టల్ భవణ యజమాని అంగబలం అర్ధబలంతో అధికారుల ప్రయత్నాలను అడ్డుకున్నారని తక్షణమే జిల్లా వైధ్యాదికారి, విధ్యాధికారి, కల్టెర్ హస్టల్ వాతావరణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



లేకుంటే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆరటిఐ సెల్ కన్వీనర్ మాచర్ల ధీనదయాల్, బిజెపి నాయకులు కొల్లూరి శ్రీనివాస్, మామిడాల శ్యాం, తుమ్మ రాజు, మాటేటి శివ కుమార్, క్యాతం శంకర్, మైదం సుధర్శన్, ఇప్పకాయల చంద్రమౌళి, మేకల లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లైన్ బాయ్స్ అద్వర్యంలో రెటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



**మామునూర్ జూలై16 ప్రభాతవార్త:** ఖిలా వరంగల్ మండలం మామునూర్ లో లైన్ బాయ్స్ ఆద్వర్యంలో అదివారం నాలుగవ బెటాలియన్ రిటైర్డ్ పోలీస్, తిమ్మాపూర్, పెన్షన్ పూర్, లక్ష్మీపురం, ఇతర గ్రామాలకు చెందిన పోలీస్ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్మహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా కె.నాగరాజు సిపి(రిటైర్డ్) పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ క్యాంప్ లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి కుటుండం రక్త సంబందికులుగా, మతాలకు అథితంగా కలిసి మెలిసి ఉంటున్న మామునూర్ క్యాంప్ ప్రాంతం మిని భారతదేశం లాగ అనిపించే పుట్టి పెరిగిన మామునూర్ క్యాంప్ జ్ఞాపకాలను గుర్తు చేశారు. కానిస్టేబుల్ కొడుకు అయిన నేను కసి పట్టుదలతో చదవడంతో మామునూర్ క్యాంప్ వాతా వరణం, ఉన్నత అధికారుల హోద, వారి లైఫ్ స్టైల్ చూసి ఐపిఎస్ సాధించుటకు ఎంతో దోహద పడిందన్నారు. వివిధ హోదలో పని చేసిన నేను, నా దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి నావంతు సహాయ సహకారాలు అందించిన, ఆందిస్తూనే ఉంటా అన్నారు. యువత వారి లక్ష్యసాధనలో నా వరంతు సహకారం అందిస్తూ వారు ఉన్నత హోదాలో నిలబడడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమలో కమాండెంట్ లు బి.మోహన్, జి.ప్రభాకర్ లు వారి క్యాంప్ జీవితాలను, జ్ఞాపకాలను అందరితో పంచుకున్నారు. అనంతరం ఒకరికోకరు వారి జ్ఞాపకాలను పంచుకుంటూ. ఆత్మీయంగా పలకరించుకొని ఆట పాటలతో సందడి చేశారు. ప్రతి సంవత్సరం బెటాలియన్ గెట్ టుగేదర్ ప్రోగ్రాం నిర్వహించాలని అందరి కోరిక మేరకు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మామునూర్ క్యాంప్ తో సంబంధం కల్గిన ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

# ప్రీతం ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూత్ స్కిల్‌డే

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ మహానగరంలో యూత్ స్కిల్‌డే సందర్భంగా ప్రీతం ఎడ్యూకేషనల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగిపోతుందని అనేక మంది యువతి యువకులు ఉన్నత చదువుల నైపుణ్యం ఉన్నప్పటికీ ఉద్యోగ ఉపాధి లేక చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంతంలో యువతీ యువకులు ఆర్ధిక అభివృద్ధి సాధించుటకు ప్రాథమిక సంస్థ ద్వారా ఆర్ధికంగా వెనుకబడిన అర్ధాంతంగా చదువు మానేసి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతీ యువకుల కొరకు రెసిడెన్షియల్ ఒకేషనల్ స్టిల్లో శిక్షణ ఇవ్వడానికి శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందని ఆసక్తి గల యువతీ యువకులు చేరాలని బస్వరాజు కుమారస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రీతం ఎడ్యూకేషన్ ఫౌండేషన్ సెంటర్ మేనేజర్ జన్ను ప్రదీప్, 22వ డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు కోటలో సద్దుల సమావేశం

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సద్దుల సమావేశం

## టిఫిన్ బైటక్ లో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు



**వరంగల్ జూలై16 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష పతవి చేపట్టిన అనంతరం తెలంగాణలో కమలం జెండా ఎగర వేయడం కొరకు ప్రణాళికలు సిద్దం చేసింది, అందులో భాగంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా బిజెపి నాయకులు అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలతో ఖిలావరంగల్ కుష్ మహల్ ఎదుట టిఫిన్ బైటక్ నిర్వహించి రానున్న ఎన్ని కలపై ప్రణాళికలు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రణాళిక కార్యక్రమాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కార్యోన్ముకులై పని చేయాలని అన్నారు. అధికార పార్టీ ఆరాచక పాలన కుటుంబ పాలనపై మోసపోరిత పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కెసిఆర్ వైఫల్యాలను కుటుంబ పాలన అక్రమ సంపాదనపై ప్రజల్లోకి తీసుకు పోవాలని అధికార పార్టీ గద్దే దింపే వరకు ప్రజలతో పోరాటలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాచకులు డివిజన్ అధ్యక్షులు, బూత్ నాచయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## వైభవంగా శ్రీసోమేశ్వర ఆలయంలో "ఆరుద్రోత్సవం"

*జనగామ, జూలై 16 ప్రభాతవార్త :*

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం మాస శవరాత్రి, ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని నూతనంగా ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవుపాలు 108లీటర్లతో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ, మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. భజన బృందాలచే భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, అర్చకులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో ఉప్పలమ్మ అమ్మవారు

*జనగామ కల్చరల్, జూలై 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ఉప్పలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఆదివారం శాకాంబరి అలంకరణ చేసి ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ తెలియచేశారు. ఈసందర్భంగా అమ్మవారికి ధూపం, దీపం నైవేద్యం సమర్పించి పూజలు చేయగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి శాకంబరీ అలంకరణలో ఉపయోగించిన కూరగాయాలను, పండ్లను నేడు ఉప్పలమ్మ దేవాయలం ముందు అన్నదాన కార్యక్రమంలో ఉపయోగించడం జరుగుతుందని ప్రతీ ఒక్క భక్తులు అన్నదానకార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని అర్చకులు తెలిపారు.

## ఈనెల 21తరువాత సమ్మెను ఉధృతం చేస్తాం..

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 16 ప్రభాతవార్త :*

తమ సమస్యలు తీర్చాలని డిమాండ్‌చేస్తూ జీపీ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ కారినమకులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మికుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాపర్తిరాజు, గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చిదిద్దాలని కోరారు. జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి 10వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అదేవిధంగా జీపీలో పనిచేసే కారోబార్లను, బిల్‌కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్‌చేశారు. తమ సమస్యలపై మంత్రి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈనెల 21వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కొడెపాక శ్రీనివాస్, కందాలోజు రాజు, జగన్నాదం, నాగరాజు, ఎండి.సలీం, చిరంజీవి, కాసాని పెద్దలు, రాంచందర్, రాజు, లాజర్, బోసు, రాజు పాల్గొన్నారు.



# సోషల్ వెల్ఫేర్ స్కూల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

*జనగామ టౌన్, జూలై 16 ప్రభాతవార్త :*



పట్టణకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. స్కూల్ విద్యార్థులకు కంటిలో ఎరుపురంగు ఉండి గత వారంరోజులుగా నొప్పితో బాధపడుతున్నా కనీసం స్కూల్ యాజమాన్యం బయటకు రాకుండా విద్యార్థులకు భయం కల్పించి నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆదివారం సమస్య తెలుసుకోవడం కోసం వెళ్లితే ఏ ఒక్క టీచర్ కానీ వార్డెన్‌కానీ, వాచ్‌మెన్ కానీ లేరని, విద్యార్థులు అందరు ఆరుబయట తిరుగుతున్నారని అన్నారు. ఒక పీడీ కూడా లేకుండా విద్యార్థులు గ్రౌండ్‌లో ఉన్న గడ్డిలో తిరుగుతున్న సమయంలో విద్యార్థులకు ఏమైనా విషసర్పాలు కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. అనేక మార్లు సమాచారం ఇస్తే బాబు టీచర్ వచ్చి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి సమాచారం ఇవ్వద్దని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, గత సంవత్సరంన్నర క్రితం అధికారుల నిర్లక్ష్యంతో ఒక విద్యార్థి ఈతకు వెళ్లి మృతిచెందాడని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి స్కూల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వికాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలన్నదే లక్ష్యం

**-బేజాడి ట్రస్టు చైర్మన్ బేజాడి బీరప్ప**

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నదే తన లక్ష్యమని బేజాడి ట్రస్టు చైర్మన్ బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో ట్రస్టు తరుపున క్రీడాకారులకు క్రికెట్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని విద్యార్థులు, యువకులు, క్రీడలపట్ల ఆసక్తిపెంచుకోవాలన్నారు. క్రీడలతో శారీరక ధారుద్యంతోపాటు స్నేహాభావం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, నేటి యువకులే ప్రపంచస్థాయిలో మూలస్తంభాలుగా నిలబడబోతున్నారని అన్నారు. యువకులు అన్నిరంగాల్లో అద్భుతాలు సృష్టించి గ్రామ, మండలం, జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను పెంచాలన్నారు. ఇందుకు తనవంతుగా ఇలాంటి క్రీడా సామాగ్రి అందిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్‌కుమార్, బూత్ అధ్యక్షులు గంగరబోయిన నర్సింహులు, గ్రామస్తులు శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, దినేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

*జఫర్‌గడ్, జూలై 16 ప్రభాతవార్త :*



జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించాలంటే వారు చేస్తున్న సమ్మె ఆదివారానికి 11వ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా జఫర్‌గడ్ మండలంలోని జీపీ కార్మికులు అందరు మండలకేంద్రంలో ఇంటింటికి తిరిగి భిక్షాటన చేశారు. తెలంగాణ జీపీ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో 11రోజులు మండల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు భిక్షాటన చేస్తున్నందున ఉపసర్పంచ్ లత యాదగిరి రూ.1016చెల్లించి మాట్లాడుతూ సిబ్బంది న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు వివేక్, మధుకర్, ఎల్లయ్య, సాంబరాజు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ ఉద్యోగుల వంటావార్పు

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*



సమస్యల సాధనలో భాగంగా సమ్మెచేస్తున్న జీపీ ఉద్యోగులు శిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కొడ్వటూరు సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, నారాయణపూర్ పంచాయతీ కార్యదర్శి దేవిప్రసాద్ సహకారంతో వంటావార్పు చేపట్టారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్, బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య, కన్వీనర్ టేకులపల్లి రవి, డిపె ప్రకాశం సమ్మెకు సంఘీభావం తెలిపారు. జేఏసీ నాయకులు శ్రీనివాస్, కారోబార్లు, ప్రభాకర్, రాజు, బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, నర్సమ్మ, లలిత, అంజి, లచ్చమ్మ, అశోక్, దయాకర్, కిష్టయ్య, దేవయ్య, జిరెడ్డి, కర్ణాకర్, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకతరలిస్తున్న నలుగురిపై కేసునమోదు

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట వాగునుంచి అక్రమంగా ఇసుకతరలిస్తున్న నలుగురు వ్యక్తులపై పోలీసులు కేసునమోదు చేశారు. స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపాల్‌నగర్‌కు చెందిన వద్దికరుణాకర్, బుర్రి భాస్కర్, బుర్రి క్రాంతి, పిట్టల అజయ్ అక్రమంగా పోచన్నపేట వాగునుంచి ఇసుక తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని కేసునమోదుచేసినట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే శాఖాపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మంత్రిని కలిసిన దివ్యాంగులు

*పాలకుర్తి, జూలై 16 ప్రభాతవార్త :*

అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదివారం దయన్న దివ్యాంగుల సేవా సమితి నాయకులు కలిశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయనను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగాల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు మధు ఉన్నారు.



# ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలి

**- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్**



*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 16 ప్రభాతవార్త :*
ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 20న జరిగే ఉద్యమకారుల ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమకారుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ లక్ష్యాలు నెరవేరడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమకారులు దాదాపు 1200మంది వరకు ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. తమ కుటుంబాల వదిలి వారి భవిషనయత్ గురించి ఆలోచించకుండా ఉద్యమం చేశారన్నారు. కానీ వారికి సరైన గుర్తింపు లేకుండా ఆత్మగౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని బాధను వ్యక్తపరిచారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలని, ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలలో 20శాతం తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలని నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్సు, ట్రెయిన్ పాసులను, ఇంటిస్థలాన్ని కేటాయించాలని, తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆగస్టు 20న జరిగే సదస్సుకు ఉద్యమకారులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా గుర్రం ఫాతికుమార్‌ను ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షునిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరీదుల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పి.సురేందర్‌రెడ్డి, స్టేట్ కో కన్వీనర్ నర్రా సంపత్, రాంబాబు, కంది పెంటాచారి, కొంతం వీరస్వామి, మండల అధ్యక్షులు నీరటి రవి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బందిపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

*పాలకుర్తి, జూలై 16 ప్రభాతవార్త :*



చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారంలో పాలకుల నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఐలమనమ స్మారక భవనంలో సీపీఎం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని, ఎన్నోసార్లు గ్రామపంచాయతీ కార్మికులు విన్నపాలు చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని పంచాయతీ కార్మికుల సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, బెల్లి సంపత్, సోమసత్యం, సోమఅశోక్‌బాబు, మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 16 - ప్రభాతవార్త:*
ప్రతీ ఏటా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలోఆదివారం జరిగిన అమ్మవారి బోనాల జాతర మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాబీర్‌పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కౌన్సిలర్ బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారీ, స్థానికులు పల్నాటి ప్రశాంత్‌లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



*చిల్పూర్, జూలై 16 ప్రభాతవార్త :*
మండలంలోని వెంకటేశ్వరపల్లిలో జడ్పీ నిధుల ద్వారా రూ.5లక్షలు మంజూరు చేసి ఆదివారం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీ వచ్చిన తరువాతనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మునిపెల్లి సుధాకర్, మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, రైతు కోఆర్డినేటర్ జంగం యాదగిరి, వార్డుసభ్యులు గ్రామనాయకులు పాల్గొన్నారు.

**- మల్కాపూర్‌లో మహిళా కమ్యూనిటిహాల్‌కు భూమిపూజ..:**
మండలంలోని మల్కాపూర్ గ్రామంలో జడ్పీ నిధుల నుంచి రూ.5లక్షల వ్యయంతో నిర్మించే మహిళా కమ్యూనిటిహాల్‌కు జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ బొబ్బిలి వంశీ, వార్డుసభ్యులు అలుగు అశోక్, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, జంగం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## ఘనంగా మారజోడు రాంబాబు జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :*



రైతుబంధు సమితి జిల్లా సభ్యులు, మాజీ జడ్పీటీసీ మారోడు రాంబాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాంబాబు యువసేన ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో కేక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమతి మండల అధ్యక్షులు గొరిగె రవి, సర్పంచ్ గడ్డమీది సంధ్యారాణి, కిరణ్, బక్కయాదగిరి, రాంబాబు యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, చెంచు రమేస్, ఎదునూరి గట్టేశం, ఎండి.రంజాన్, భరత్, కేమిడి, పెద్దగోని రాజు, ద్యావర యాకయ్య, బంధ కుమార్, ఎల్లన్న, అభిగౌడ్, బొంగు ఐలయ్య, రంగురాంబాబు, అశోక్, చింతల నరేష్, బంద కుమారస్వామి, శ్రీను, రఘు, యాకయ్య పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత వైద్యశిబిరం

*జఫర్‌గడ్, జూలై 16 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని మడ్డెగూడెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో వరంగల్‌లోని లక్ష్మీనరసింహ ఆస్పత్రి వారు సంయుక్తంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలను వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామసర్పంచ్ బల్లెపు వెంకట నర్సింగరావు మాట్లాడుతూ పేద ప్రజలకోసం బాలవికాస సేవాసంస్థ చేస్తున్న సేవలు మర్చిపోలేనివని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకోసం ఇలాంటి ప్రత్యేకంగా వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు నిఖిత, హర్షిక, నాగశ్రీ, బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతుల కుటుంబాలకు సహాయం

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*
నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందించడంలో ముందుంటున్న సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డి ఆదివారం మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన మహ్మద్ మోహినుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయంగా కుటుంబానికి 50కిలోల బియ్యం, 5వేల నగదును వారి కుటుంబ సభ్యులైన ఎండి.అజమ్‌కి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకట్‌రెడ్డి అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఆపదలో ఆదుకోవడానికి ముందు ఉంటానని, వారికి ఆర్థికసహాయాలు అందించడానికి ఎప్పుడు ఎల్లవేళలా సహాయం అందించడానికి ముందుంటానని అన్నారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన కొండి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*

పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ లక్ష్యాలు నెరవేరలేదని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలని ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో ఆగస్టు 20న హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ద్యేయంగా దాదాపు 1200 మంది వరకు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తమ భవిష్యత్ కుటుంబాల గురించి ఆలోచించకుండా వృత్తి, వ్యాపారాలు పక్కన పెట్టి ఉద్యమం చేశారని, నేడు వారికి గుర్తింపు లేకుండా ఆత్మ గౌరవం లేకుండా జీవనోపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమ



మెనిఫేస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పరీదుల శ్రీనివాస్‌గౌడ్, పోలోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ నర్రా సంపత్, మహిళా రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య, ఉద్యమకారులు బోయిన రాజయ్య, చొప్పరి రాజు, షేక్ చాంద్‌పాష, తోకల గణేష్, ఉట్నూరి రవి, గడ్డం సమ్మక్క, దుబాసి పార్వతక్క, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నుండి బహిష్కరణ

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్‌ను సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నాయిని భరత్ సంఘం కార్యకలాపాలకు, నియామకాలకు విరుద్ధంగా పనిచేస్తూ సంఘంకు కళంకం తెస్తూ కార్యకర్తలు, పెద్దల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నందున సంఘం నుండి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇక నుండి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘంకు ఎటువంటి సంబందం లేదని విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడిసె వాసులపై ఎమ్మెల్యే చొరవ చూపాలి

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*




పట్టణంలోని సర్వే నెంబర్ 280లో పేదలు వేసుకున్న గుడిసెల విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఎ చొరవ చూపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ కోరారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ పట్టణ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 280లో మూడు వేల మంది ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని ఆరు మాసాల నుండి జీవనం సాగిస్తుండగా ప్రభుత్వం, రెవిన్యూ యంత్రాంగం పట్టించుకోవటం లేదని అన్నారు. సొంత ఇల్లు లేక అద్దె ఇండ్ల కిరాయిలు కట్టలేక పేదలు నానా ఇబ్బందులు పడుతున్నారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడచినా పేదవారికి సొంత ఇల్లు కూడా లేని దుస్థితి నెలకొందన్నారు. పాలక ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి గుడిసె వాసులకు న్యాయం చేయని పక్షంలో సీపీఐ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, పీక రవి, యాకుబ్, తిరుపతి, శ్రీనివాస్, రమేష్‌చారి, కౌశిక్, రాజు, వనిత, లావణ్య, సంధ్య, సుమలత, మహేశ్వరి, స్వప్న, మమత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంఎస్ వైపు కొందరి నాయకుల చూపు...?

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*

సింగరేణి కార్మిక సంఘం హెచ్‌ఎంఎస్‌లో భూపాలపల్లి ఏరియాకు చెందిన పలువురు నాయకులు చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే పలు కార్మిక సంఘంలో కీలక పాత్ర పోషిస్తున్న కొంత మంది అదిష్టానం పట్ల నిరసన తెలుపుతున్న వారు త్వరలో జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో హెచ్‌ఎంఎస్ యూనియన్‌లో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇందుకు విధి విధానాలను రూపొందించుకుని త్వరలో భూపాలపల్లిలో జరిగే హెచ్‌ఎంఎస్ సమావేశంలో పెద్ద ఎత్తున యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఆహ్మద్ సమక్షంలో చేరనున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో సముచిత స్థానం లభించటం లేదని, అదే విధంగా ఇతర సంఘాలలో పనిచేస్తున్న మరి కొంత మంది సైతం ఆ యూనియన్‌లో పనిచేసేందుకు ఇష్టపడక హెచ్‌ఎంఎస్‌లో చేరాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలో భూపాలపల్లి ఏరియా హెచ్‌ఎంఎస్ బలంగా పనిచేయగా నాయకత్వ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నది. తిరిగి పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు చేరనున్నట్లు సమాచారం.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిందూర హోటల్ హాల్లో 2004 బ్యాచ్ ప్రతిభ విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ హాజరు కాగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ 1996 నుండి 2000 వరకు ఉత్తమ విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించటం జరిగిందని, 7, 10వ తరగతిలో ప్రతిభ అవార్డులను సాధించారని గుర్తు చేశారు. ప్రతిభ విద్యా మందిర్‌లో చదివిన వారంతా పలు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణంకు సహకరించాలి

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండెయ దేవాలయం నిర్మాణం కోసం పద్మశాల కులస్తులు సహకరించాలని ఆలయ కమిటి మెంబర్‌లు కోరారు. ఆదివారం ఆలయ కమిటి ఆద్వర్యంలో విరాళాలు సేకరించారు. ఆలయ నిర్మాణం కోసం గాజులు వసంత శరత్‌బాబు, ఆడెపు జయ జానకిరాములు, కూచన రోహిణి కిషన్‌ప్రసాద్‌లు రూ. 25, 116 చొప్పున విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భాగవతం బిక్షపతి, తౌటం ప్రభాకర్, గోనే భాస్కర్, ఈగ రవికిరన్, కుసుమ క్రిష్ణమోహన్, పాశికంటి శ్రీనివాస్, షేరు కుమారస్వామి, అడ్డగట్ట శ్రీధర్, దాసరి సుదర్శన్, వంగరి శ్రీనివాస్, తౌటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీకేంద్రమంత్రి బలరాంనాయక్‌ను పరామర్శించిన కాంగ్రేస్ నాయకులు

*గార్ల, జులై16 ప్రభాతవార్త:*

హైదరాబాద్ జూబ్లిహిల్ ఓ‌ప్రవేటు ఆసుపత్రిలో సైనస్ ముక్కుశ్వాస సంబందిత సమస్యకు చికిత్స పొందుతున్న మాజీకేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్‌ను మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షులు ధనియాకుల రామారావు పరామర్శించారు. ఈసందర్బంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బలరాంనాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. . ఇల్లందు నియోజకవర్గ మండల కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు పులిసైదులు, పాల్గొన్నారు.

## జన భోజనాలను ప్రోత్సహించండి

*గార్ల, జులై16 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో కులభోజనాలు కాదు జన భోజనాలను ప్రోత్సహించాల్సిన ఎంతైనా అవసరం ఉందని సిఐటియు రాష్ట్రనాయకులు వంగూరి రాములు, కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆశాఢమాసాన్ని పురష్కరించుకొని మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో సిఐఎం, డివైఎఫ్ యూతకమిటిల ఆద్వర్యంలో వనభోజనాలు కాదు కులబోజనాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడుతు రాష్ట్రంలో కొన్ని రాజకీయపార్టిలు ఓట్లకోసం కులాలు, మతాలు పేరుతో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కులవివాహాలు, కులభోజనాలు చేసుకోవడం వలన కులవివక్షత రూపుమాపదని, కులవివక్షత సమాజంలో జనభోజనాలను ప్రోత్సహించాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభం, ఆశాఢమాసం వివిధ అంటురోగాలు, ప్రబలకుండా పచ్చని ప్రకృతిలో కుటుంబాలతో వనభోజనాలు చేయడం వలన మానవ సంబందాలు పెరుగుతాయని, ఆరోగ్యకరమైన వాతావరణం వలన అంటురోగాలు రాకుండా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు గ్రామాలలో చేపట్టడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ జ్యోతి నర్సింహనాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, ఈశ్వరలింగం, పెద్దవెంటేశ్వర్లు, భూక్యహరినాయక్, చింత ఎల్లయ్య, ఉపేందర్‌రెడ్డి, అలవాలసత్యవతి, రామకృష్ణ, నాగమణి, మౌనిక, మాజీనాయకులు వెంకటయ్య, డివైఎఫ్ఐ, రెడ్‌స్టార్‌యూత్ సభ్యులు ఎం.ఉపేందర్, కొండయ్య, కోటి, ప్రణయ్, నరేష్, వెంకటేష్, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

## ఘనంగా డిసిసి అధ్యక్షులు భరత్‌చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు


*గార్ల, జులై16 ప్రభాతవార్త:*

మండల పరిధి సీతంపేట గ్రామంలో కాంగ్రేస్‌పార్టి ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ఆద్వర్యంలో జిల్లా కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కాంగ్రేస్‌పార్టి నాయకులతో కలిసి ఆమే జన్మదిన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు కాంగ్రేస్‌పార్టి అధికారంలో లేకున్నా గత పది సంవత్సరాలు కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటు నిజాయితికి నిదర్శనంగా నిలుస్తు మహబూబాబాద్ అంటే కాంగ్రేస్‌పార్టియేననే విధంగా పార్టిని నిలిపిన ఘనత భరత్‌చంద్రారెడ్డికు దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో కాంగ్రేస్ పార్టియే నిలుస్తుందని ధీమావ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఆయురాఆరోగ్యాలతో అత్యున్నత పదవులతో మరింత ప్రజాసేవ చేయాలని కోరుకున్నారు. పార్టి సీనియర్ నాయకులు బాణోత్ వీర్యా, దేవ్‌సింగ్, దరియా, మహేష్, శేఖర్, వీరన్న, రాజు, అబ్బయ్య, సరిత, తదితరులున్నారు.

# ముగ్గురు ఎమ్మెల్యేలపై అసమ్మతి మంటలు

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

బిఅర్ఎస్‌లో అసమ్మతి స్వరాలు రోజురోజుకు పెరుతున్నాయి ప్రస్తుతం ప్రాతినిద్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు వద్దు వారిస్థానంలో కొత్తవారికి అవకాశం ఇస్తేనే తాము సహకరిస్తామని లేందటే మరోలా ఉంటుందని అసమ్మతినేతలు గొంతు పెంచారు. అవిషయంను పైస్థాయి నాయకత్వంను స్వయంగా కలిసి చెప్పటం కూడా జరిగింది. ఇంకా జరుగుతూనే ఉంది.ప్రదానంగా డోర్నకల్ ,మహబూబాబాద్ ఇల్లందు నియోజకవర్గాలలో ఈ అలజడి ఉదృతంగా ఉంది.వాస్థమైతే పార్టీ విదానాలకు కట్టుబడి ఉండాలి కాని గడపదాటి బహిరంగంగానే తమకు ఈ అభ్యర్థులు వద్దు అని రోడ్డు ఎక్కారు.10 రోజులుగా ఈ అసమ్మతి రాగం వినిస్తున్నా, కెసిఅర్ కెటిఅర్‌లు ఎలాంటి కట్టడి చెయ్యడానికి పూనుకోవడం లేందటెనే క్యాడర్‌లో కొత్త అనుమానాలు వస్తున్నాయి .ఇదే ఉమ్మడి జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ విషయంలో కెటిఅర్ సీరియస్ కావడంతో రాజయ్య,శ్రీహరిలు నోరు అదుపులో పెట్టుకుని రోడ్డు ఎక్కడం మానుకున్నారు, ఇదే పార్మ్ములా ఇక్కడ ఎందుకు ప్రయోగించడం లేదు అంటేనే అనుమానాలు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఏ గ్రామానికి పోయినా నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల గోబ్యాక్ అడ్డగించడం పోలీసులు అరెస్టులు చెయ్యడం జరుతున్నది ఈ నిరసనల వెనుక మంత్రి సత్యవతి ప్రోద్భలం ఉందని అందుకే అమె అనుచరులే గ్రామాల్లో అలజడులు సృష్టిస్తూ అడ్డుగులుతున్నారనేది రెడ్యావర్గీయుల అరోపణలు.ఇంకా ఎన్నిసార్లు నీకే కావాలి మరొకరికి అవకాశం ఇవ్వవా అనే ప్రశ్నలు, ఒకటి రెండు చోట్ల కాంగ్రెస్ వాళ్ల అడ్డు తగిలినా మొత్తంగా మాత్రం బిఅర్ఎస్ వాళ్లె అందులో తనను వ్యతికేకించేవారు అట్లనే మంత్రి మద్దతు దారులే ఈ అల్లర్లు చేస్తున్నారనేది రెడ్యా మద్దతుదారుల రెడ్యా కూడా అదే అంటున్నారు. ఇక మానుకోట



ఎమ్మెల్యేపై కూడా అదే పార్టీలోని అస్మతి నేతలు తిరుగుబాటు చేసి ఏకంగా మామితోటల్లో న వ నా వే శాలు ఏర్పాటు చేసి ఏమ్మెల్యే శంకర్ నాయక్‌కు టికెట్ ఇవ్వవద్దని ఇస్తే ఓడిపోతాడని మరో కొత్త వ్యక్తికి అవకాశం కల్పించాలని బహిరంగంగానే ప్రకటించారు. అతనికే టికెట్‌ఇస్తే సహకరించమని కూడా కరాకండిగానే చెబుతున్నారు. ఈ అసమ్మతి నేతల వెనుక ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్‌రావు ఉన్నాడనే ప్రచారం ఉంది. ఎమ్మెల్సీకి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది.అనేక మంది కీలక నేతలు ప్రజాప్రతినిదులు కౌన్సిలర్లు తన వెంట ఉండటమేగాక ఈ ప్రాంతంపై గట్టి పట్టు ఉన్న నేత కూడా, ఇక ఇల్లందు నియోజకవర్గంలో కూడా అసమ్మతి రాగం బారిగా ఉండటమేగాక నేరుగా అ జిల్లా అద్యక్షుడినే స్వయంగా కలిసి ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌ను మార్చి మరొకరికి అవకాశం ఇస్తే గెలుస్తామని లేదంటే ఓటమి చెందటమేనని చెప్పారు.ఇల్లందు నుండి మహబూబాబాద్ జడ్‌పి చైర్మన్ మంత్రి అక్క కూతురు అయిన కుమారి అంగోత్ బిందు కూడా తెరపైకి వచ్చింది తాను కూడా పోటిలో ఉన్నట్లుగానే తన మద్దతు దారులతో ప్రచారం కొనసాగిస్తు న్నారు.ఈ మూడు నియోజకవర్గాల పరిస్థితి అదిష్టానంకు తలనొప్పిగానే కన్పిస్తుంది.పార్టీ ఎవ్వరి పేరు ప్రకటిస్తే వారికోసం



పనిచెయ్యడం అనేది ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉంటుంది. కాని ఎందుకో అదుపు తప్పింది.ఎమ్మెల్యేలపై అసమ్మతి ఉంటే నేరుగా నాయకత్వం ముందు చెప్పుకుని పరిష్కరించుకోవాలి, అలా కాకుండా రోడ్డున పడటమేగాకుండా అవినీతిపరుడని భూకబ్జాకోరులని తమ ఎమ్మెల్యేలపైననే అరోపణలు చేస్తుంటే ఇది ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చినట్లు కాదా అంటే అవుననే సమాదానం. ఈ అసమ్మతిని చక్కబెట్టడం కోసం ప్రస్తుతం ఎమ్మెల్యేలు తమవంతు ప్రయత్నాలను ముమ్మ రం చేస్తున్నప్పటికి మంటలు అరడంలేదు. ఈ ఎమ్మెల్యేల ముందు ఉన్నది ఒక్కటే అసలు ఈ అసమ్మతి ఎక్కడి నుండి వస్తుంది దీనికి కాకరులు ఎవ్వరో గుర్తించి వారితో సంప్రదింపులు చేసి సమస్యను సమసి పోయేటట్లు చూడటం చెయ్యాలి. లేదంటే నేరుగా కెటిఅర్ కెసిఅర్ వద్దకు ఈ అసమ్మతి పంచాయితీని పెట్టి పరిష్కరించుకోవాలి అలా కాకుండా ఇట్లనే సాగితే జనంలో పల్చపడి పోవడం ఖాయం.ఇంకా ఈ అసమ్మతి రోజు రోజుకు పెరుగుతూ అదుపు చెయ్యడం సాద్యం కాదనే స్థాయికి పోవడం కాయం.ఇది ఇలా ఉండగా అసలు అదినేత మదిలో ఎవ్వరి చోటు దక్కుతుందో ప్రస్తుత సిట్టింగ్‌లకు అవకాశం ఇస్తాడో, లేదంటే కొత్త మొఖాలను పరిచెయ్యం చేస్తారో, అంతిమ నిర్ణయం కెసిఅర్‌దే అయినా ఎమ్మెల్యేలపై వివిద రకాల అరోపణలు అది కూడా ప్రతిపక్ష పార్టీల నుండి కాకుండా తమ పార్టీ నుండే ఈలాంటి అరోపణలు రావడం వల్ల పార్టీ డ్యామేజి అయ్యే అవకాశమే ఎక్కుగా కన్పిస్తుంది.



## అర్చక సంక్షేమానికి పెద్దపీట



మరిపెడ, జూలై16, ప్రభాతవార్త

దూప,దీప నైవేద్య అర్చకసంఘం సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ అని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మల్లిఖార్జునస్వామి దేవాలయంలో సిఎం కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఏకాదశి రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆద్రప్రదేశ్‌రాష్ట్రంలో అర్చకులను గుర్తించిన నాదుడే కరువైయ్యాడన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్చకులకు గౌరవ వేతనంగా రూ.10వేలు ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో నియోజకవర్గంలోని ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్ఎంపి వైద్యులు పేదలకు చేస్తున్న సేవ అమూల్యమైందన్నారు. వారిసేవను ఎవరు వెలకట్టలేరన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని నిరుపేదలు వారు చేస్తున్న సేవను ప్రజలు ఎన్నటికి మర్చిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, కాంట్రాక్టర్ అచ్యుతరావు, మహేందర్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణరెడ్డి, సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకన్న, బాలాజీ, శ్రీనివాస్, మక్సుద్, లతీఫ్, సర్వర్‌పాషా, రాజు, శంకర్, పూర్ణాచారి, నారాయణ, తిరుమలరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో వనభోజనాలు



మహబూబాబాద్, జూలై16, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు జగ్జిగవన్‌రాం, కేటిఆర్ కాలనీవాసులు బిఆర్ఎస్ జిల్లానాయకుడు కొండ్ర ఎల్లయ్య ఆద్వర్యంలో ఆదివారం వనభోజనాలు ఏర్పాటుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌సీతామహాలక్ష్మి సతీసమేతంగా హాజరై మహిళలతో కోలాట చప్పట్లు వేయించి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు, నిరుపేద కార్మికులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ సిఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డి, బిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, డాక్టర్ పాల్వాయి సౌజన్య, కాలనీ నాయకులు గుట్టయ్య, ఇరుగు భాస్కర్, కొండ్ర శ్రీను, పులి శ్రీను, రాధ, సుధ, సందీప్, బాలరాజు, ఉపేందర్, బాబు, సంధ్య, రమ, రజిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

మరిపెడ,జూలై16, ప్రభాతవార్త

మహాత్మగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ వెంకటరామారావు కోరారు. ఆదవారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు.పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పవన్‌కుమార్‌కు పిర్యాదు చేశారు. మరిపెడ జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల క్రితం జాతిపిత గాంధీ విగ్రహాన్ని విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం బాధాకరం అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోవర్ధన్, సురేష్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, మధు, కాంతారావు, భరత్‌కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై16, ప్రభాతవార్త

వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాదులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమ పాపయ్య, గణేష్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నేటికి సరైన వైద్యం అందడంలేదని, మందులు, వైద్యసిబ్బంది కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతియేటా ఇలాంటి సమస్యలే ఉత్పన్నమవుతున్నాయని అయినా ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అలాగే వ్యవసాయ పనుల ప్రారంభ దృష్ట్యా పాము, తేలు కాటులకు సరైన మందులు అందుబాటులో ఉంచాలని, తగు డాక్టర్స్‌ను, సిబ్బందిని అప్రమత్తం చేయాలని లేనిపక్షంలో పివైఎల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలేపు వెంకటేష్, సురేష్, కృష్ణ, భరత్, రాముడు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో క్రయవిక్రయాలు చేస్తే చర్యలు

మహబూబాబాద్, జూలై16, ప్రభాతవార్త



ప్రభుత్వ భూముల్లో ఎవరైనా క్రయవిక్రయాలకు పాల్పడితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని తహశీల్దారు ఇమ్మానుయేల్ తెలిపారు. ఇటీవల 551/1లో సుమారు 6ఏకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు ఆదివారం భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రహిమాన్, వివీఆర్‌ఏలు ఉన్నారు.

## మహిళల అభివృద్దే ప్రభుత్వ ద్యేయం



మహబూబాబాద్, జూలై16, ప్రభాతవార్త

మహిళల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆశవర్కర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళ సంఘాలకు తక్కువ వడ్డితో అనేక రుణసదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆశావర్కర్లు చేస్తున్న కృషి అభినందనీయం అని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, ఆశవర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష, బిఆర్ఎస్ కార్మికవిభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి, సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక, మహేశ్వరి, ఆసియా, మహమూద, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను అవమాన పరుస్తే ఊరుకునేది లేదు : జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి

నెల్లికుదురు, జూలై 16, ప్రభాతవార్త

మండలంలోని మునిగలవీడు శివారులోని మామిడితోటలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను అవమాన పర్చే విదంగా ప్రవర్తిస్తే కొందరు వ్యక్తులు సమావేశం పేరుతో అవమాన పర్చే విదంగా ప్రవర్తిస్తున్నారని,మేము చూస్తు ఊరుకునేది లేదని స్థానిక జడ్పిటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఎమ్మెల్యేపై అసమ్మతి ఉందని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై బురుద చల్లటానికి ప్రయత్నం చేస్తున్నారని ఇది పద్ధతి కాదన్నారు. ఈ రోజు ఎమ్మెల్యేపై అసమ్మతి అని మామిడితోటలో సమావేశం పెట్టన్న నాయకులు బిఆర్ఎస్ పార్టీకి చెందినవారే కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులమనే ముసుగులో ఇదంతా చేస్తున్నారన్నారు. అసలైన బిఆర్ఎస్ పార్టీ నాయకులైతే మీకు ఏమైన అభ్యంతరం ఉంటే సమావేశం పెట్టుకోవాలంటే మండల



కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఉందన్నారు. అలా కాకుండా కేవలం పార్టీని బదునాం చేయడానికే ఈవిదంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అసలైన ఉద్యమకారులు పార్టీలోనే ఉన్నారని, ఉద్యమకారులు ఎవ్వరు పార్టీని అబాసుపాలు చేయడానికి ఇష్టపడరన్నారు. రేపు అధిష్టానం నిర్ణయం మేరకు ఎవ్వరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చినా అందరూ కలిసిపని చేయాలని, వ్యక్తులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని సూచించారు. పార్టీకి ద్రోహం తలపెడితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య, ఎఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, సర్పంచ్ కొమ్ము అనీల్, నాయకులు చిర్ర జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎర్ల మహేష్, ఎచ్ అశ్విన్, మాదరి ప్రశాంత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## భూమి నాది,కాకపోతే చావడానికైనా సిద్ధం

నర్సింహులపేట, జూలై 16,ప్రభాతవార్త



భూమి నాదికాకపోతే చావడానికైనా సిద్దమని అధికార పార్టీకి చెందిన నాయకుడు నాభూమిని ఖబ్జాతో కాజేయాలనే ప్రయత్నం చేస్తున్నాడని డిఫెన్సు ఉద్యోగి పుల్‌సింగ్ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం తన వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... మండలంలోని వస్రాంతండా శివారు ఒంటిగుడిసె తండాకు చెందిన పుల్‌సింగ్ వృత్తిరీత్యా విశాఖపట్నంలోని నేవి విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు వంతడుపల శివారులోని కస్తూర్బా బాలికల విద్యాలయం పక్కన 2005లో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశామని, మండల అధికార పార్టీకి చెందిన నాయకుడు తనకు ఉండబడిన 4.30 ఎకరాల భూమిలో కొంతభూమిని స్కూల్‌కు విరాళం ఇవ్వగా, మిగితా భూమిని అమ్ముకున్నాడని, అమ్ముకున్న భూమి సర్వే నెంబర్ ధరణిలో వేరె నెంబర్ ఉండటంతో అదునుగా భావించి అమ్మినటువంటి స్కూల్ భూమి నాది అని తప్పుడు దృవీకరణ పత్రాలు సృష్టించి నాపై దౌర్జన్యానికి దిగుతున్నాడన్నారు. తాను గత 20సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న ఈ భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకుని ఈ భూమి నాది అని జులం చేస్తున్నారన్నారు. తనలాంటి వారిపై అధికార పార్టీకి చెందిన నాయకులు దౌర్జన్యానికి పాల్పడటం సరికాదని, చట్టప్రకారం చూసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

## కాంగ్రెస్‌తో పేదల కష్టాలు తీరుతాయి

నెల్లికుదురు( దంతాలపల్లి), జూలై 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేదల కష్టాలన్నీ తీరుతాయని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని బొడ్లాడ గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధైర్యాన్ని ప్రజల్లో నింపి వారికి అండగా ఉంటామన్న భరోసాని కల్పించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ రైతు పార్టీ అని ఆది నుండి రైతుల కోసం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో రైతుసమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విద్యుత్ సాకుతో వారికి మాయమాటలు చెప్పాలని చూస్తున్నారని రాష్ట్రంలో రైతులు బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్‌రెడ్డి, వీరభద్రం, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, మహేష్, శ్రీనివాస్, సతీష్, రాములు, రమేష్, ఆయా గ్రామపార్టీ అధ్యక్షులు మల్లేషం, దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, సతీష్, ఎల్లారెడ్డి, అశోక్, రాము, శ్రీనివాస్, సుధాకర్, ఉపేందర్, రాజు, శివ, శ్రీకాంత్, ముకేష్, గణేష్, భాస్కర్, బిక్షపతి, సురేష్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి పథకం

నర్సింహులపేట, జూలై 16,ప్రభాతవార్త

పేదలకు వరం సిఎం సహాయనిధి పథకమని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి రమేష్‌రెడ్డి, మండల నాయకులు శ్రీశైలం, భూక్య వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కవిత

ఇనుగుర్తి, జూలై 16, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వర్రె కవితను మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ ఆద్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, నాయకులు గుజ్జునూరి బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ప్రణయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఇస్లావత్ చందు, నాగారం గ్రామపార్టీ అధ్యక్షులు సతీష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో ముందుకు సాగాలి

తొర్రూరు,జూలై 16,ప్రభాతవార్త



తొర్రూరు డివిజన్ కేంద్రము లోని స్థానిక మున్సి పాలిటీలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని జలకం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పాటిమీద దేవాలయం లో మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం, కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైన సాధించుకోవచ్చు అని కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వ్యవసాయమే ప్రధాన వృత్తిగా మున్నూరు కాపు కులస్తులు జీవిస్తున్నారని కాపు బిడ్డలంత రైతు బిడ్డలని అన్నారు. 23వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్క కాపు బిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మున్నూరు కాపు సభ్యత్వం 30 మందిని తీసుకోవడం జరిగిందని పరపతి సంఘంలో 12, మంది సభ్యులు చేరారని అన్నారు. ఇదే స్ఫూర్తితో కాపు కులస్తులందరు ముందుకు సాగాలని తెలిపారు. ఉప్పు తిరుమలయ్య, ఆకుల పుల్లయ్య, కొమ్ము దేవేందర్, మూల చంద్రశేఖర్, గడల శ్రీనివాస్, సలుగు నాగన్న, సలుగు నర్సయ్య, ఆకుతోట యాకన్న, గాండ్ల వెంకన్న, మారుపెల్లి రవికుమార్, సుకన్య పాలిశెట్టి శ్రీనివాసరావు, జలకం శివకుమార్, జలకం నవీన్, బల్లకారి సోమయ్య, మలిశెట్టి యాకయ్య, పుప్పాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి పార్టీ గెలుపు ఖాయం

నర్సింహులపేట, జూలై 16,ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి పార్టీ గెలుపు ఖాయమని బిజేపి నియోజకవర్గ ఇంచార్జీ లక్ష్మన్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆవరణలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఒకే కుటుంబమని చాటే విదంగా టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటివద్దనుండి తెచ్చుకున్న సద్దిమూటలను విప్పి అంతా ఒక్కచోట కూర్చోని సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజేపి పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉందని, రాబోవు ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి, బిజేపి పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చీకటి మహేష్, రాష్ట్ర నాయకురాలు దేవికా నాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు కాంతమ్మ, నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డితోపాటు పలు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్లెక్సీలు చించినంతమాత్రాన గెలుపును ఆపలేరు

నర్సింహులపేట, జూలై 16,ప్రభాతవార్త



ప్లెక్సీలు చించినంత మాత్రాన బిఆర్ఎస్ గెలుపును ఆపలేరని మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద రైతు సమన్వయ సమితీ తోట సురేష్ ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ ప్లెక్సీని చించివేయడంపై మండిపడ్డారు. డోర్నకల్ గడ్డపై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

# పంచాయతి కార్మికులను పర్మినెంట్ చేయాలి

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

ఏళ్ల తరబడిగా అతి తక్కువ వేతనాలతో గ్రామాలలో తమ సేవలందిస్తున్న పంచాయతి కారి ్మకుల సర్వీసులను పర్మినెంట్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. తమకు కనీస వేతనాలు చెల్లించాలని పంచాయతి ఉద్యోగులు, కారి ్మకుల ఐక ్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ ్ట వా ్యప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా గూడూరులో మండలంలోని పంచాయతి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం నాటికి పదకొండవ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో రోడ్డుపై నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం మండల కాంగ్రెస్‌నాయకులు సందర్శించి పంచాయతి కారి ్మకుల సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణతో పాటు ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పాల పంచుకుంటున్న పంచాయతి కార్మికుల జీవితాలు బాగుపడే దిశగా పాలకులు



ఆలోచించకపోవడం విచారకరమన్నారు. పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలు విజయవంతం కావడానికి చెమటోడుస్తున్న కార్మికుల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష ్కరించాలంటూ పంచాయతి కార్మికులు సమ్మెబాట పట్టి పది రోజలు దాటినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్య నిర్వహణ జరగాలి ఉండగా సమ్మె కారణంగా గ్రామాల్లో ఆ పనులు పడకేసాయన్నారు. పారిశుద్య పనులు చేయించడానికి కూలీలను పెట్టాలని ఆలోచనకు బదులుగా కార్మికులు డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంచాయతి కారి ్మకులకు మంచి రోజులొస్తాయన్నారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో కార్మికులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, హెచ ్చ శివకృష్ణ, కిషన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, నరేష్‌రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ కర్ణుడు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

**-అలుపెరుగని ప్రజా సేవకుడు**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

నిత్యం ప్రజాక్షేత్రంలో నా వాళ్లు నీవాళ్లు అనే తేడా లేకుండా నియోజక వర్గ ప్రజలకు కష్టమని వినిపిస్తే చాలు అరక్షణం కూడా ఆలోచించకుండా వెంటనే కష్టాన్ని తీర్చడానికి ముందుండి కర్ణుడిలా సహాయం చేసే గొప్ప మానవతావాది బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు. బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవానికై నిరంతరం వాళ్ల గౌరవాన్ని పెంచుతూ చిన్న పిల్లాడి నుంచి వృద్ధుడి వరకు త్రపి ఒక్కళ్లకు సమాన గౌరవాన్ని ఇచ్చే ఆ కుటుంబ సభ్యుడిగా కలిసిపోయి, అజ్ఞానంలో జీవిస్తున్న ఎంతో మంది విద్యార్థులకు జ్ఞానంతో ఆదివాసీ గిరిజన బిడ్డలకు అర్ధమయ్యే విధంగా విజ్ఞానాన్ని అందించే గొప్ప ఉపాధ్యాయులుగా పేరుగాంచిన ఓ ఆదర్శ ఉపాధ్యాయుడు రాథోడ్ బాపురావు. మా రాష్టం మాకివ్వాలని ఆనాడు ఆంధ్రులత యుద్ధబేరిలో తెలంగాణ రాష్ట సాధనకై తన కష్టపడి చదివి ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయ వృత్తిని సైతం త్యాగం చేసి చాలా మంది విద్యార్థులను మేధావులుగా తయారు చేసి తెలంగాణ ఉద్యమంలో నేను ఉండాలి ఇన్ని రోజులు నా కోసం నా విద్యార్థుల కోసం పాటు పడ్డ ఇప్పుడు నా రాష్టం నన్ను పిలుస్తోంది. ఈ సమాజం కోసం నా ప్రజల కోసం చావడానికి అయినా సిద్ధమై ఉద్యమంలో పోరాడి బోథ్ గడ్డపై తెలంగాణ జెండా ఎగరవేసి ఆనాడు ఎంతో మంది యువతరానికి ఉద్యోగస్తులకు ఆదర్శంగా నిలిచి రాష్ట సాధనకై ఆయన చేసిన త్యాగాలను సేవను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ వచ్చింది. భారీ మెజార్టీతో బోథ్ ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించారు. నియోజక వర్గంలో అనేక కార్యక్రమాలు చేఇస ఉన్నతమైన స్థానంలో నియోజక వార్గన్ని ఉంచారు. రెండోసారి కూడా ఎమ్మెల్యే టికెట్ వరించడంతో రెండోసారి కూడా భారీ మెజార్టీతో విజయభేరినిన మోగించి మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తూ నియోజక వర్గంలో దళితులందరికీ రాష్టంలోనే అత్యధికంగా దళితబస్తీ భూములందించి అందరి గుండెల్లో దళిత నాయకుడిగా పేరుగాంచారు. ఆదివాసీలు తన సొంత ఊళ్లో వారి రాజ్యం ఏర్పాటు చేసుకొని వాళ్లే రాజుల అవ్వాలని ఆయన



చిన్నప్పటి నుంచి కల. రాష్టం వచ్చాక నియోజక వర్గంలో 115 నూతన గ్రామ పంచాయతీలు కావడంతో మొత్తంలో ఆదివాసీ గిరిజనులు సర్పంచులుగా అవ్వడంతో గిరిజన నాయకుడిగా పేరుగాంచాడు. ఎమ్మెల్యే అయ్యాక అనేక గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని పలువురు కాబోతున్నారు. పరిసరాలు బాగుండాలి జలపాతాలు బాగుండాలని కోరుకునే టూరిజం ప్లేస్ నుంచి మరింత సుందరీకృతంగా చేయాలని మంత్రులతో మాట్లాడి కుంటాల జలపాతం వద్ద అభివృద్ధి పనుల కోసం రూ.3కోట్ల 81లక్షలో మంజూరు చేశారు. బోథ్ ఎక్స్ రోడ్ వద్ద రూ.9కోట్లతో అర్బన్ పార్క్ నిర్మాణం చేపట్టారు. రూ. 29.39కోట్లతో నియోజక వర్గంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. జీఓ 170లో భాగంగా రూ.42.29కోట్లతో గిరిజన గ్రామాలలో బీటీ రోడ్లు రూ.53.63కోట్లతో 26 పీఆర్ బీటీ రోడ్ల రెన్యూవల్, రూ.20కోట్లతో జందాపూర్ నుంచి ఈదుల సవర్గం వరకు బీటీ రోడ్ నిర్మాణం చేపట్టారు. రూ.7.95 కోట్లతో కుంటాల వాటర్‌పాల్ రోడ్డు, బోథ్ రోడ్డు, ఇచ్చోడ-సిరిచెల్మ రోడ్లతో ఆర్ఎంపీ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. రూ.19.17 కోట్లతో ఇచ్చోడ ముఖ్రి సెవెన్ వడోర్ తాంసి, కప్పర్ల రోడ్లు రూ.19కోట్లతో ఇచ్చోడ, ముఖ్రి సిరికొండ, ఇంద్రవెల్లి,తాంసి, కప్పర్ల రోడ్డుపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. రూ.368 కోట్లతో పిప్పల్‌కోటి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం, రూ.794.33 కోట్లతో కుట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు రూ. 69 కోట్లతో 25చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టారు. విద్యలో కూడా నియోజక వర్గం ముందుండాలని ఆలోచనలతో సోషల్ వెల్ఫేర్ ఒకటి, బీసీ వెల్ఫేర్ రెండు, మైనార్టీ వెల్ఫేర్ ఒకటి, ట్రైబల్ వెల్ఫేర్ ఒకటి, ఇలా పాఠశాలలు సుందరమైన రీతిలో ఏర్పాటు చేసుకుని పిల్లల భవిష్యత్‌కై మంచి విద్యను అందిస్తున్నారు. నియోజక వర్గంలో 100 పాఠశాలలను ఎంపిక చేసి రూ.18,70,34079 పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ. 1కోటి 56లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఐదు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేశారు. దళిత బస్తీ పథకంలో 1019 మంది లబ్దిదారులకు 111,27 కోట్లతో 2554లను ఎక్కడ పంపిణీ చేసి రాష్టంలోనే నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నారు. అంతేకాకుండా దళిత బంధు ద్వారా 100 దళిత కటుంబాలకు 10లక్షల చొప్పున యూనిట్ల పంపిణీ చేసి దళిత కుటుంబాలు వెలుగుని పంచారు. యాదవులకు 2189 మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. నియోజకవర్గంలో వేల మంది అమ్మాయిలు పెండ్లికి చేసుకోవడానికి వాళ్లకు కొండంత అండనిచ్చే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా ఆదుకున్నారు. రైతులు మరణించిన కుటుంబానికి భరోసాగా రూ.5లక్షల బీమాను వేల మందికి అందజేస్తున్నారు. ఆరోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వాళ్లకు చేయూతగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చాలా మందికి సహాయం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. ఎలాంటి స్వార్థ పూరిత రాజకీయాలు చేయకుండా బోథ్ నియోజక వర్గ ప్రజలను కంటికి రెప్పలా స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కన్నబిడ్డల చూసుకుంటున్నాడని నియోజక వర్గ ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు. రాథోడ్ బాపురావు పేద ప్రజల కన్నీళ్లు తుడుస్తున్నారు. ప్రజలందరికి అండగా ఉంటున్నాడని ఆయనపై వ్యక్తిగతంగా పరోక్షంగా బురద జల్లడానికి చూస్తున్న వాళ్లందర్ని కూడా ప్రేమతోనే పలకరిస్తూ అందరూ నా వల్లే అంటూ ఇలాంటి కోపాలు పెంచుకోని అసలు అయినా మంచి లక్షణాలు కలిగిన ఎమ్మెల్యే మా రాథోడ్ బాపురావు అని ఆయన అభిమానులు అంటున్నారు. ఏదేమైనా రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రానికి ఏ శాఖలోనైనా మంత్రి స్థానంలో ఉంటారని కార్యకర్తలు బలంగా నమ్ముతున్నారు.




## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**



విద్యుధ్ఘాతానికి గురై పాడిగేదె మృతి చెందిన సంఘటన మండ లంలోని లైన్‌తండాలో ఆదివారం జరిగింది. తండాకు చెందిన వాంకుడోతు పద్మియాకు చెందిన పాడిగేదెను రోజులాగే మేతకోసం వదలగా మేత మేసు ్తన్న సమ యంలో ఈ ప్రమాద సంఘటన చోటు చేసుకున్నట్లు తండావాసు లు తెలిపారు. గ్రామం మధ్యలో ఉన్న ఓ విదు ్యత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తూ పాడిగేదె దాని వద్దకు వెళ్లగా విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీని కారణంగా తండాలో విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది. విశయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పాడిగేదెను కోల్పోయిన రైతుకు నష్టపరిహారం అందజేయాలని తండా వాసులు కోరుతున్నారు.

## గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే సాయం

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బల్లెం వీరభద్రుకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆర్థికసాయమందించి ఆదుకున్నట్లు ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వల్లెపు నాగరాజు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరభద్రు బిఆర్ఎస్ కార్యకర్తగా కొనసాగుతున్నాడని, అతనికి ప్రమాదం జరిగిన విశయం తెలుసుకొని ఎమ్మెల్యే స్వయంగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా అతని వైద్య చికిత్స కొరకు రూ.15వేలు ఆర్థికసాయమందించారని తెలిపారు. ఆ కుటుంబానికి బిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. కాగా తమకు సాయమందించిన ఎమ్మెల్యేకు వీరభద్రు కుటుంబం కృతజ్ఞతలు తెలిపారన్నారు.

## మేడారం దేవతల దీవెనలతో ఆదివాసీల ప్రగతి..!

**-అన్ని వర్గాల ప్రజల ఆదరణతోనే ముందడుగు**

**-40 ఏండ్ల కాలంగా ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు**

**-ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవతల దీవెనతో ప్రజల ఆదరణ**

**-కొమురం భీం పోరాట స్పూర్తిని ఆదర్శంతోనే అభివృద్ధికి ముందడుగు**

**మేడారం, ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలు ప్రగతి కోసం ఆరాధ్య దేవతలు అయినా మేడారం సమ్మక్క సారలమ్మల దీవెనలతో శతాబ్దాల కాలంగా ప్రగతి సాధిస్తున్నారు. ఆధునిక టెక్నాలజీతో ప్రపంచం ముందుకు పోతున్న తరుణంలో సైతం ఆదివాసీ ప్రజలు అడవుల్లో నివసిస్తూ సమ్మక్క సారలమ్మల దీవెనలతో వారి ఆశీస్సులుపొందుతున్నారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన కొమరం నర్సయ్య ఆదివారం రోజు మేడారం సందర్శించారు. ఆయనతో పాటు గిరిజన సంఘాలు పలు మండలాలకు చెందిన సర్పంచ్‌లు దేవతలను దర్శించుకుని మొక్కలు సమర్పించారు. ఈ సందర్భంగా కొమురం నర్సయ్య మాట్లాడుతూ .. అన్ని వర్గాల ప్రజల ఆదరణతోనే ముందడుగు వేస్తున్నామన్నారు. అంతేకాకుండా 40 సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగానని 9 మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు నోట్లో నాలుకగా మెదిలి అందరి మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవతల దీవెనలతోనే ప్రజల ఆదరణ లభిస్తుందన్నారు. కొమురం భీం వారసుడిగా ఆదివాసీ బిడ్డల్లో తానొక ఆదర్శప్రాయుడిగా గిరిజనుల అభివృద్ధికి పాటుపడుతున్నానని తెలిపారు. అంతేకాకుండా గిరిజన సంఘంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు పలు దఫాలుగా ప్రభుత్వం కూడా తన సేవలను అబినందిస్తూ అవార్డులు కూడా తీసుకున్నామన్నారు. ఆదివాసీల ప్రగతి కోసం తన ఎదుగుదలను ముందుకు తీసుకు వెళుతూ ముందు నిలుస్తున్నట్లు తెలిపారు.

## ప్రజాప్రతినిధుల, ప్రతిపక్షాల విన్నపం ఫలిచింది

### ఆరుఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం.. కలెక్టర్ శశాంకకు ప్రశంసలు



**ప్రభాతవార్త ప్రతినిధి, మహబాబాబాద్**

పట్టణ నడిబొడ్డున కోట్టరూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అదికారపార్టీకి చెందినవారే అమ్మకాలు చేస్తుండటంతో ఈ ప్రభుత్వ భూమిని కాపాడి ఏదైన ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలని ప్రభుత్వ భూమిని రక్షించాలనే తపన ఉన్న అదికారపార్టీలోని కొందరు కౌన్సిలర్లు , అదేవిదంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేరుగా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఇదే తరుణంలో సోషల్‌మీడియాలోలో కూడా వైరల్ అయ్యింది. పట్టణంలోని బాబాగుట్ట ఫాతిమా స్కూల్ పక్కన ఉన్న 551బై 1 సర్వేనెంబరులో గల ప్రభుత్వభూమి 6ఎకరాలు ఉండగా ఈ భూమిని ప్లాట్స్‌గా చేసి అమ్మకాలు కూడా చేశారనే ప్రచారం ఉంది. ఈభూమిని కాపాడాలని పట్టణవాసులు అదికార పార్టీలోని కొందరు ప్రజాప్రతినిదులు కాంగ్రెస్ లోని కొందరునేతలు బహిరంగంగానే ఈ భూమి అక్రమణకు గురవుతుందని దీన్నికాపాడాలని నేరుగా కలెక్టరును కలిసి అక్రమించుకున్న వ్యక్తి పేరుతో సహ అ వినతి పత్రంలో నివేదించారు. ఇక కాంగ్రెస్ పార్టీఅదికార ప్రతినిది బెల్లయ్యనాయక్ కూడా నేరుగానే అదికార పార్టీకి చెందిన జడ్‌పిటిసి అక్రమించుకొని ప్లాట్స్ చేసి అమ్మకాలు చేపట్టి కోట్లుగడించాడని మీడియాద్వారా అరోపించిన విషయం విదితమే. మొత్తానికి కోట్లరూపాయలు చేసే ప్రభుత్వ భూమిని ఎట్టకేలకు కలెక్టర్ స్పందించి అభూమిని స్వాదీనంచేసుకోవాలని అదేశాలు ఇవ్వడంతో పట్టణప్రజలుప్రజాప్రతినిదులు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తూ కలెక్టర్‌ను ప్రశంసలు కురిపించారు. రెవిన్యూ అదికారులు అదివారం స్వాదీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. జిల్లాకలెక్టర్ అదేశాల మేరకు 551బై 1 సర్వేనెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని తమఅదీనంలోకి తీసుకున్నారు. అమేరకు మహబూబాబాద్ మండల తహాశీల్దార్ అద్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు . ఈసందర్బంగా తహాశీల్దార్ ఇమ్మానుయేలు మాట్లాడుతూ అక్రమణకు గురైన 6ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకున్నామని ఈభూమిఅక్రమణకు గురైనట్లుగా అనేక అరోపణలు రావడంతో దీంతో జిల్లా కలెక్టర్ శశాంక అదేశాలతో అభూమిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూములను అక్రమించినా క్రయ విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని ఎవ్వరైనా అమ్మడం కొనడం నేరమని అన్నారు. 4చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన వారిలో రెవిన్యూ అదికారులు విఅర్ఓలు ఉన్నారు.

## మున్నూరుకాపుల ఉన్నతికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** మున్నూరుకాపుల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని భాస్కర్, మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో వివేకనంద కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తాను 19వ డివిజన్ వివేకనంద కాలనితో పాటు డివిజన్‌లోని అన్ని కాలనీలు తిరిగి సమస్యలను అన్నింటిపై నివేదిక తీసుకొని నిధులు పెద్దమొత్తంలో కేటాయించి ఒక్కొక్కటిగా సమస్య పరిష్కారం చూపడం జరిగిందన్నారు. మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి కట్టుబడి ఉన్నానని దీని కోసం నిధులు కేటాయిస్తానని హామి ఇచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని 3800 కోట్లతో అద్భుతమైన ప్రగతి సాధించామని గల్లిగల్లిన సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగిందని 1250 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అతి త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. 75 కోట్లతో నూతన బస్‌స్టేషన్‌కి శంకుస్థాపన జిల్లా కేంద్రం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎంతో శ్రమించి తాను నూతన కలెక్టరేట్ తూర్పు నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఉంటేనే నిరుపేదలు మధ్య తరగతి కుటుంబాలు నివసించే ప్రాంతమని ఆ ప్రాంతంలో కలెక్టరేట్ ఏర్పాటు చేసి పేదల ఆస్తి విలువ ఒప్పగా పెరిగేలా చేశామన్నారు. ఇక్కడ అజంజాహి మిల్స్ కార్మికులైన 319 మందికి స్థలాలు కేటాయించడం జరిగింది. గతంలో స్థలాల విలువ తక్కువ ఉండేదని కలెక్టరేట్ ఏర్పాటు తర్వాత బ్రహ్మాండగా విలువ పెరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి తెలంగాణ ఏర్పాటు వరకు ఇతర రాజకీయ పార్టీలు పరిపాలించాయని ఏ ఒక్కరు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడలేదన్నారు. అలాంటోళ్లు నేడు మీ ముందుకు వస్తున్నారు. నిలదీసి అడగాలని కోరారు. ఇదే వివేకనంద కాలనీ 19వ డివిజన్ తనిఖి ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ ఇచ్చిన ప్రజలు రుణపడి ఉన్నాని ప్రజలు బాగుపడితేనే నాకు తృప్తి అన్నారు. మున్నూరుకాపుల ఎదుగుదలకు నా తోడ్పాటును అందిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని భాస్కర్, మున్నూరు కాపు పెద్దలు, ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.

## సాధారణ స్థితిలోనే బీమునిపాదం జలపాతం

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

వర్షాకాలం సీజన్‌లో ప్రకృతి ప్రియులను, సందర్శకులను ఎంతగానో ఆకర్షించే భీమునిపాదం జలపాతం ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇంకా సాధారణ స్థితిలోనే ఉంది. సకాలంలో వర్షాలు కురిస్తే ఈ పాటికల్లా జలపాతం జల ఉరవడితో ఎంతో ఆహ్లాదాన్ని పంచేది. కాని వర్షాలు లేని కారణంగా జలపాతం మామూలుగానే జాలువరుతున్నది. అయినప్పటికీ పచ్చదనం పరచుకొన్న ప్రకృతి అందాలను తిలకించేందుకు సందర్శకులు ఈ ప్రాంతానికి నిత్యం వస్తూనే ఉన్నారు. ప్రత్యేకించి సెలవు దినాల్లో భీమునిపాదం ప్రాంతం సందర్శకుల తాకిడితో రద్దీగా ఉంటుంది. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత గత నెల రోజులుగా భీమునిపాదం ప్రాంతాన్ని సందర్శించేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్నప్పటికీ రద్దీ తక్కువగానే ఉంటున్నది. మూడు రోజలుగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్న క్రమంలో ఆదివారం సందర్శకుల తాకిడి కొంత మేరకు పెరగగా జలపాతం వద్ద పరిస్థితి వారిని నిరాశకు గురిచేసింది. జలపాతం ఉరవడి తక్కువగా ఉండడంతో సందర్శకులు అంతగా ఎంజాయ్ చేయలేపోయారు. చుట్టు గుట్టలు, పచ్చని చెట్ల మధ్య కనువిందు చేసే భీమునిపాదం జలపాతానికి జలకళ ఎప్పుడు వస్తుందో అని సందర ్శకులు ఎదురు చూస్తున్నారు.



## రాజకీయాల కోసం సమాజాన్ని తాకట్టు పెట్టవద్దు

### యూనిఫాం సివిల్ కోడ్‌తో అన్నివర్గాలకు సమన్యాయం

### బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ నరసింహారెడ్డి



**వరంగల్ జూలై16 ప్రభాతవార్త:** రాజకీయ స్వలాభాల కోసం సమాజిన్ని పావుగా వాడుకోవద్దని బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పనికంటి దామోదర్ రెడ్డి, కుసుమ సతీష్ బాబు అధ్యక్షతన వరంగల్ తూర్పులోని వరంగల్ ఉర్సు గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన యూనిఫాం సివిల్ కోడ్‌పై మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ నరసింహారెడ్డి, సీనియర్ అడ్వకేట్ ఎస్ రామచంద్రా రావు, అడ్వకేట్ శ్రీమతి నిహారిక రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం దేశ పౌరులు అందరికీ ఒకే విధమైన సివిల్ కోడ్‌ను పొందేందుకు భారత జనతా పార్టీ 2019 ఎన్నికల మెనిఫేస్టోలో పొందుపరిచిన హామీని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దేశం మొత్తం ఒకే చట్టం ఉంటే ఒక మతానికి అన్యాయం జరుగుతుందని విషప్రచారం చేస్తున్నారని ఆర్టికల్ 15 ప్రకారం అందరికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 45 లక్షల మంది యూనిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు తెలిపారని అన్నారు. వివాహం విడాకులు వారసత్వం వంటి వ్యక్తిగత చట్టాలతో కలిపి యుసిసి గుర్తించ బడిందని ప్రస్తుత వ్యవస్తలో వివిద మతాలు వ్యక్తిగత చట్టాల ద్వారా మినహాయింపులతో కట్టుబడి ఉన్నాయని యుసిసి అమలు చేస్తే అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. యుసిసిన మతపరమైన కోణంలో చూడకూడదని రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు అమలు చేయదగినవి కానప్పటికి డిపిఎస్పిల కింద జాబిత చేయబడిన అనేక నింభందనలు గత 75 సంవత్సరాల నుండి చట్టాలుగా రూపొందించ బడ్డాయని వేధావులు విజ్ఞతతో సమాజానికి అర్దమయ్యేలా తెలియ చేయాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి నాయకులు, అడ్వకేట్లు, టీచర్లు వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి

### కరాటే విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన రాజనాల

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా కొండూరు వారి వీది నందు కిక్ బాక్సింగ్ బెల్ట్ గ్రేడింగ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసిన వారికి అభినందనలు తెలిపిన మాజీ శాప్ డైరెక్టర్ అండ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎండి యాకుబ్‌పాషా, ఎండి. యాసిన్, ఎండి. రియాజ్‌తో పాటు ప్రశంస పత్రాలు సాధించిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

